ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్

మా కలం - సామాన్యుడి బలం

స్వర్ణసాగరం

CELL : 9440352036

WWW.SWARNASAGARAM.COM

PRGI : APTEL/26/A1104

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

9440352036

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ

సంపుటి : 1, సంచిక : 217

పేజీలు : 8

ఆదివారం 1 నవంబర్ 2026

వెల : 2-00

సీఈసీపై ఇండీ కూటమి బహిరంగ అభిశంసన!

జ్ఞానేశ్ కుమార్‌పై ఖర్గే తీవ్ర ఆరోపణలు

ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్..

2023 నియామకాల చట్టాన్ని రద్దు చేయాలని తీర్మానం

బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించాలని పట్టుబాటు

2 దిల్లీలో మాక్ పార్లమెంట్



ముంచుకొస్తున్న మరో తుపాను

- ముందస్తు చర్యలపై రియల్ టైమ్ గవర్నెన్స్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- ఈ నెల 3, 4 తేదీల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలకు అస్కారం
- విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్‌కు అంతరాయం లేకుండా తగిన జాగ్రత్తలు
- తుఫాను వల్ల పడిపోయిన కొబ్బరి, అరటి రైతులకు తగిన నష్ట పరిహారం

అమరావతి, స్వర్ణసాగరం

అర్నబ్ తుపాను నష్టాల నుంచి రాష్ట్రాన్ని సాధారణ స్థితికి తీసుకొచ్చే పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడంతో పాటు, మరో తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం రేపటికి తుపానుగా బలపడే అవకాశాలున్నాయని, నవంబర్ 2, 3, 4 తేదీల్లో దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వివరించారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ నుంచి రాష్ట్రంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, అర్నబ్ తుపాను విధ్వంసం అనంతరం చేపడుతున్న పునరుద్ధరణ పనులపై సీఎం ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గమనాన్ని ఉపగ్రహ చిత్రాలు, డాప్లర్ రాడార్ల ద్వారా ప్రతి ఆరు గంటలకు ఓసారి అంచనా వేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సమర్థ నీటి నిర్వహణ ద్వారా వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు ఉన్న అవకాశాలను కూడా గుర్తించి తగిన ప్రణాళిక చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. విద్యుత్ - మిగతా3లో



ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంప్రదాయానికి నాంది!

- స్థానిక ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ జగన్ ఆగ్రహం
- నామినేషన్ల దశ నుంచే ఉల్లంఘనలు జరిగాయని ఆరోపణ
- దాడులు, బెదిరింపులతో అభ్యర్థులను అడ్డుకున్నారు
- నకిలీ నామినేషన్లు.. ఫోర్జరీ సంతకాలతో ఉపసంహరణ
- ఎన్నికల ప్రక్రియపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్

అమరావతి, స్వర్ణసాగరం

ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం ఆందోళనకర పరిస్థితులను ఎదుర్కొంటోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల దశ నుంచే అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ప్రతిపక్ష అభ్యర్థులను ఎన్నికల బరిలోకి రాకుండా అడ్డుకోవడం అత్యంత ప్రమాదకర సంప్రదాయానికి నాంది పలుకుతోందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు శనివారం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల దశ అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన ముఖ్య నేతలను గృహ నిర్బంధంలో ఉంచడం, బైండోవర్ చర్యలు చేపట్టడం ద్వారా పార్టీ అభ్యర్థులకు మద్దతుగా వెళ్లకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. మరోవైపు నామినేషన్ కేంద్రాల వద్ద అధికార పార్టీ కార్యకర్తలకు స్వేచ్ఛ కల్పించి, ప్రతిపక్ష అభ్యర్థులపై ఆంక్షలు - మిగతా3లో

భారత వ్యతిరేక శక్తుల కుట్ర!



- దేశ విభజనకు ప్రయత్నాలు..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- సోషల్ మీడియాలో అబద్ధాలు, వదంతులతో అస్థిరత సృష్టించే యత్నం
- భారతీయుల ఐక్యతే దేశానికి రక్షణ కవచం
- సర్దార్ పటేల్ 151వ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

2

దిల్లీ మార్చ్‌కు రాహుల్ పిలుపు!



- అనుమతి లేదన్న పోలీసులు.. దేశ రాజధానిలో రాజకీయ వేడి
- నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో ఇండీ కూటమి భారీ ర్యాలీ
- మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నిరసన
- ట్రాఫిక్ ఆంక్షలు.. భారీ భద్రతా ఏర్పాట్లు




పదో తరగతి బాలికపై ఉన్మాది దాష్టీకం

- తరగతి గదిలో పిల్లలందరి మధ్య విచక్షణారహితంగా దాడి
- అడ్డుకోబోయిన మరో విద్యార్థినికీ తీవ్ర గాయాలు
- చదువుల తల్లి ఒడిలో రక్తపాతం.. వణికిపోయిన విద్యార్థులు
- అనంతపురం జిల్లా రాప్తాడు జెడ్పీ హైస్కూల్‌లో ఘటన

3లో

పోలింగ్‌కు సర్వం సిద్ధం!

- ప్రశాంత వాతావరణంలో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి!
- 13 కార్పొరేషన్లు.. 87 మున్సిపాలిటీల్లో ఎన్నికలు
- 75 వేల మంది సిబ్బందితో పోలింగ్ నిర్వహణ
- సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్ఠ బందోబస్తు
- సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్‌తో పర్యవేక్షణ
- ఎన్నికల సిబ్బందికి పెరిగిన పారితోషికం



స్వర్ణసాగరం అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 13 కార్పొరేషన్లు, 87 - మిగతా3లో

ఇంధన సరఫరాలో ఆంక్షలు.. అడ్డంకులు వద్దు!

జీ20 వేదికగా భారత్ గళం.. జైశంకర్ కీలక వ్యాఖ్యలు

చమురు రవాణా మార్గాలకు ఆటంకాలు సృష్టించొద్దు

సైనిక చర్యలతో సమస్యలు పరిష్కారం కావు.. దౌత్యానికే ప్రాధాన్యం

ఎల్‌పీజీ సరఫరాలో స్థిరత్వం తప్పనిసరి

2



అఖండ భారత రూపశిల్పికి ఘన నివాళి!

- జాతి ఉక్కుమనిషి పటేల్‌కు ప్రధాని, రాష్ట్రపతి వందనం
- స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద మోదీ పుష్పాంజలి
- ఆధునిక భారత నిర్మాణంలో పటేల్ పాత్ర చారిత్రాత్మకం: ముర్ము
- దేశ ఐక్యతకు ఆయన ఆశయాలే మార్గదర్శకం: అమిత్ షా

2

సేవే లక్ష్యం.. అభివృద్ధే ధ్యేయం

పూడిరాయిదరువు ఎంపీటీసీ బరిలో దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి





- టీడీపీ మండల అధ్యక్షుడిగా రాజకీయ అనుభవం..
- ఆదర్శ రైతుగా ప్రత్యేక గుర్తింపు.. విద్యావేత్తగా పరిజ్ఞానం
- నాలుగు తీరప్రాంత పంచాయతీల్లో విస్తృత పరిచయాలు..
- కార్యకర్తలతో కలిసి ముమ్మర ప్రచారం..
- విజయంపై అనుచరుల్లో ధీమా

రాజకీయ అనుభవం ఒకవైపు.. ప్రజలతో సుదీర్ఘ అనుబంధం మరోవైపు.. గ్రామీణ ప్రాంతాల సమస్య లపై అవగాహన ఇంకోవైపు.. ఈ నేపథ్యంలో పూడి రాయిదరువు ఎంపీటీసీ ఎన్నికల బరిలో నిలిచిన దువ్వూరు అజిత్‌కుమార్‌రెడ్డి పేరు స్థానిక రాజకీయా ల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో వాకాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిన ఆయన, ప్రస్తుతం అదే పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతూ, కార్యకర్తలు, నాయకులతో కలిసి సెగ్మెంట్ పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వ హిస్తున్నారు.

స్వర్ణసాగరం – వాకాడు:

ఆదర్శ రైతు నుంచి రాజకీయ నాయకుడిగా..

ఒకప్పుడు ఆదర్శ రైతుగా ప్రత్యేక గుర్తింపు పొందిన అజిత్ కుమార్ రెడ్డి, వ్యవసాయ రంగంతో ముడి పడిన అనుభవాన్ని రాజకీయ ప్రస్థానంలోనూ కొన సాగిస్తున్నారు. విద్యావేత్తగా పరిజ్ఞానం, కర్షకుడిగా గ్రామీణ పరిస్థితులపై ప్రత్యక్ష అవగాహన, రాజకీయ నాయకుడిగా సుదీర్ఘ అనుభవం ఆయన వ్యక్తిత్వంలో ప్రధాన అంశాలుగా నిలుస్తున్నాయి. వాకాడు మండ ల టీడీపీ అధ్యక్షుడిగా పార్టీ కార్యకలాపాల్లో చురుకు గా వ్యవహరించి, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్య కర్తలతో సమన్వయం కొనసాగించిన అనుభవం ఉంది.

నాలుగు తీరప్రాంత పంచాయతీల్లో పరిచయాలు..

పూడిరాయిదరువు ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధితో పాటు నాలుగు తీరప్రాంత పంచాయతీల ప్రజలతో ఆయనకు ఉన్న పరిచయాలు స్థానిక రాజకీయాల్లో ప్రస్తావనకు వస్తున్నాయి. వ్యక్తిగతంగా స్నేహపూర్వ కంగా మెలిగే స్వభావం, అందరినీ గౌరవించే తత్వం, అవసరమైన సందర్భాల్లో అందుబాటులో ఉండే గుణం ఆయనకు పరిచయ వర్గాన్ని విస్తరిం చాయని అనుచరులు చెబుతున్నారు. పార్టీ పరమైన కార్యకలాపాలతో పాటు వ్యక్తిగత సంబంధాలకూ ప్రాధాన్యత ఇస్తారనే అభిప్రాయం స్థానికంగా వినిపిస్తోంది.

అభివృద్ధి అంశాలపై ప్రధానంగా ప్రచారం..

ప్రస్తుతం అజిత్ కుమార్ రెడ్డి టీడీపీ కార్యకర్తలతో కలిసి పూడిరాయిదరువు సెగ్మెంట్‌లో ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తూ, ఇంటింటి ఎన్నికల ప్రచా రాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, మౌలిక సదుపా యాల అవసరాలు, ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చర్చిస్తున్నారు. తాగునీటి వసతి, గ్రామీణ రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రైతులకు అవసరమైన సదుపాయాలు వంటి అంశా లు స్థానిక అభివృద్ధిలో కీలకమైనవిగా నిలుస్తు న్నాయి. ఎంపీటీసీ పదవి ద్వారా మండల పరిషత్ వ్యవస్థలో ప్రజల సమస్యలను ప్రస్తావించడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, అందు బాటులో ఉన్న ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులకు కృషి చేస్తానని ఆయన ప్రజలకు బరోసా ఇస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

అనుచరుల్లో విజయంపై ధీమా..

ఆయనకు ఉన్న రాజకీయ అనుభవం, పార్టీ శ్రేణుల తో సమన్వయం, నాలుగు తీరప్రాంత పంచాయతీ ల్లో ఉన్న పరిచయాలు ఎన్నికల్లో అనుకూలంగా మారుతాయని టీడీపీ శ్రేణులు అంచనావేస్తున్నాయి. ఆయన మంచితనం, సేవా దృక్పథం, రాజకీయ పరిణతి కలిసివస్తాయని అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా పూడిరాయిదరువు ఎంపీటీసీ ఎన్నికల్లో దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి ప్రచారం స్థానిక రాజకీయ సమీకరణాల్లో ఆసక్తిని పెంచుతోంది. రాజకీయ అనుభవం, వ్యక్తిగత పరిచయాలు, పార్టీ కార్యకర్తల సహకారం ఎన్నికల ఫలితంపై ఎంతవరకు ప్రభావం చూపుతాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రజల తీర్పు కోసం అభ్యర్థులు ఎదురుచూస్తుండగా, పూడిరాయి దరువు సెగ్మెంట్ ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కుతోంది.

సైకిల్ గుర్తుపై ఓటు వేయండి
దువ్వూరు అజిత్‌కుమార్‌రెడ్డిని గెలిపించండి

దిల్లీ మార్చ్‌కు రాహుల్ పిలుపు!

దిల్లీ: దేశ రాజధానిలో రాజకీయ వేడి రాజుకుంటోంది. ఎన్నికల సంఘం పనితీరు, ఓటు హక్కుల పరిరక్షణ అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని ఇండీ కూటమి నిర్ణయించింది. ఇందులో భాగంగా నవంబర్ 1న దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ ర్యాలీలో రాజకీయ పార్టీలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనా లని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. అయితే మార్చ్‌కు అనుమతి లేదని దిల్లీ పోలీసులు ప్రకటించడంతో రాజకీయంగా ఉత్కంఠ నెలకొంది.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే పోరాటం

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఎన్నికల సంఘం కలిసి భారత ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ పరిణామా లకు నిరసనగా ప్రజలంతా ఉద్యమంలో భాగస్వాములు కావాలని తన ఎక్స్ ఖాతా ద్వారా పిలుపునిచ్చారు. నవంబర్ 1న మధ్యాహ్నం 12 గంటలకు కన్నాట్ ప్లేస్--మింటో రోడ్ జంక్షన్ నుంచి మార్చ్ ప్రారంభమై రామ్‌లీలా మైదానం వరకు కొనసాగుతుందని వెల్లడించారు. ర్యాలీలో పాల్గొనేందుకు ప్రజలు దిల్లీకి రాకుండా అడ్డుకునేందుకు అమిత్ షా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

మార్చ్‌కు అనుమతి లేదన్న పోలీసులు

రాహుల్ గాంధీ ప్రకటనపై స్పందించిన దిల్లీ పోలీసులు.. కన్నాట్ ప్లేస్ నుంచి మార్చ్ నిర్వహించేందుకు తమకు ఎలాంటి దరఖాస్తు అందలేదని స్పష్టం చేశారు. అయితే ఎంపీలు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత వాహనాల్లో కాన్స్టిట్యూషన్ క్లబ్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. గతంలో నిరసనలకు వేదికగా ఉన్న జంతర్ మంతర్‌లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని ఇప్పటికే ఆదేశాలు జారీ

ఖైబర్ పఖ్తుంఖ్వాపై పాక్ సైన్యం కన్ను.. ఖనిజ సంపదే లక్ష్యమా?

పాకిస్థాన్ సైన్యం అనుసరిస్తున్న కఠిన వైఖరి, ముఖ్యంగా ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళనలకు దారితీస్తున్నాయి. బలప్రయోగంతోనే తిరుగుబాట్లను అణచివేయవచ్చనే ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ 'హార్డ్-స్టేట్' సిద్ధాంతం ఇప్పుడు ఈ ప్రావిన్స్‌లో పరీక్షకు నిలిచింది. అయితే, ఈ చర్యల వెనుక అసలు లక్ష్యం ప్రావిన్స్‌లోని అపారమైన ఖనిజ సంపదను చేజిక్కించుకోవడ మేనని అంతర్జాతీయ నివేదికలు అనుమానం వ్యక్తం చేస్తున్నా యి. 'గ్రీక్ సిటీ టైమ్స్' ప్రచురించిన ఒక కథనం ప్రకారం.. ఖైబర్ పఖ్తుంఖ్వాలో ఎన్నికైన ప్రభుత్వాన్ని అకస్మాత్తుగా రద్దు చేసి, ఎమర్జెన్సీ విధించడం వెనుక పెద్ద వ్యూహం ఉందని తెలుస్తోంది. అక్టోబర్ 11న రాజ్యాంగంలోని ఆర్టికల్ 232, 234 కింద అత్యవసర అధికారాలను ఉపయోగించి ఫెడరల్ ప్రభుత్వం ప్రావిన్స్‌లో గవర్నర్ పాలన విధించింది. ముఖ్యమంత్రి సోహైల్ అఫ్రిదిని కస్టడీలోకి తీసుకుంది.



పాకిస్థాన్ 18వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఖనిజాలు ప్రావిన్సుల ఆధీనంలో ఉంటాయి. తాజా చర్యలతో ప్రావిన్షియల్ అసెంబ్లీ రద్దవడంతో, ఖనిజాలపై ఫెడరల్ ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ లభించినట్లయింది. దాదాపు 4 కోట్ల జనాభా, బలమైన రాజకీయ వ్యవస్థ, ఇప్పటికే కొనసాగుతున్న సాయుధ తిరుగుబాటు, పొరుగునే శత్రుదేశంగా భావించే ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దు వంటి క్లిష్టమైన పరిస్థితులున్న ఖైబర్ పఖ్తుంఖ్వాలో సైనిక వ్యూహం బెడిసికొట్టే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భద్రతా వైఫల్యాల కారణంగానే ఎమర్జెన్సీ విధించామని ఇస్లామాబాద్ చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. 2026 ప్రథమార్ధంలోనే 122 మంది పోలీసులు మరణించగా, హింసాత్మక ఘటనలు గణనీయంగా పెరిగా యి. ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చివేయడం, ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడం, ప్రావిన్స్ వనరులను కేంద్రం, విదేశీ కొనుగోలుదారులకు అప్పగించే ప్రయత్నం చేయడం వంటి చర్యలు తీవ్రవాద గ్రూపులకు కొత్త ఆయుధాన్ని అందించినట్లే అవుతుందని ఆ నివేదిక హెచ్చరించింది. ఇది ఖైబర్ పఖ్తుంఖ్వాను కూడా బలూచిస్థాన్ లాగా పాలనారహిత ప్రాంతంగా మార్చే ప్రమాదం ఉందని, ఖనిజాల ద్వారా వచ్చే ఆదాయం కంటే భద్రతాపరమైన నష్టమే ఎక్కువగా ఉంటుందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బంగాళాఖాతంలో కొత్త వాయుగుండం

బంగాళాఖాతంలో మరో తుపాను రూపుదిద్దుకుంటోంది. అర్నబ్ తుపాను తీరం దాటిన కొద్ది రోజులకే, ఆగ్నేయ బంగాళాఖాతంలో మేఘాలు దట్టంగా ఏర్పడి ఒక వ్యవస్థగా మారుతున్న దృశ్యాలను ఇస్రోకు చెందిన ఇన్ శాట్-3డీఎస్ శాటిలైట్ శనివారం ఉదయం గుర్తించింది. ఈ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతుండటంతో అధికారులు దీనిని నిశితంగా గమనిస్తున్నారు. అక్టోబర్ 29న దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనంగా మొదలైన ఈ వ్యవస్థ, పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. అక్టోబర్ 31 సాయంత్రం నాటికి ఇది వాయుగుండంగా బలపడింది. రానున్న రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేస్తోంది. తాజా శాటిలైట్ చిత్రాల్లో ఒక సుడి లాగా వాయుగుండం స్పష్టంగా కనిపిస్తోంది. దీని ప్రభావంతో దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవుల్లో, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడవచ్చని, ఆ సమయంలో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. అయితే, ప్రస్తుతానికి పోర్టులకు ఎలాంటి హెచ్చరికలు జారీ చేయలేదు.

అఖండ భారత రూపశిల్పికి ఘన నివాళి!

ఏక్తానగర్/దిల్లీ: అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఉక్కుమనిషి, మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఘన నివాళులు అర్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో ఉన్న స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. దేశ సమగ్రత, ఐక్యత, జాతి నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు ప్రముఖులు కూడా పటేల్‌కు నివాళులర్పించారు.

దేశ నిర్మాణానికి జీవితాన్ని అంకితం చేశారు: మోదీ

సర్దార్ వల్లభాయ్ పటేల్ బలమైన భారతదేశ నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశ సేవలో ఆయన చేసిన త్యాగం, చూపిన అంకితభావం ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి స్ఫూర్తిగా నిలుస్తాయని ఎక్స్ వేదికగా వెల్లడించారు. అఖండ భారత నిర్మాత, జాతి ఉక్కుమనిషికి హృదయపూర్వక వందనాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు.

ఆధునిక భారత రూపశిల్పి: రాష్ట్రపతి ముర్ము

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లోని గణతంత్ర మండపంలో పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఆధునిక భారతదేశ ప్రధాన రూపశిల్పిగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. దేశంలోని సంస్థానాల ఏకీకరణతో పాటు పటిష్టమైన పరిపాలనా వ్యవస్థ ఏర్పాటులో పటేల్ చారిత్రాత్మక పాత్ర పోషించారని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతకు ఆయన చేసిన సేవలకు గుర్తుగా ప్రతి ఏటా అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పటేల్ జీవితం, ఆదర్శాల నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.

దేశాన్ని ఏకం చేసిన మహానేత: అమిత్ షా

సంస్థానాలుగా విడిపోయిన దేశాన్ని తన దూరదృష్టితో ఏకం చేసి బలమైన భారతదేశానికి పటేల్ పునాది వేశారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొనియాడారు. అఖిల భారత సర్వీసుల ఏర్పాటుతో దేశ పరిపాలనా వ్యవస్థకు పటిష్టమైన పునాది వేశారని గుర్తుచేశారు. ఖేడా, బర్డోలీ సత్యాగ్రహాల ద్వారా రైతుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రజాసేవకు గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలకే అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిన పటేల్ త్యాగం, దేశభక్తి ప్రతి పౌరుడికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్ నిర్మాణంలో ఆయన ఆశయాలు మార్గదర్శకంగా నిలుస్తాయని ఎక్స్ వేదికగా సందేశమిచ్చారు.

దిల్లీలో ప్రముఖుల పుష్పాంజలి

పటేల్ జయంతి సందర్భంగా దిల్లీలోని సర్దార్ పటేల్ చౌక్‌లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జిత్ సింగ్ సంధు, ముఖ్యమంత్రి రేఖా గుప్తా, బీజేపీ ఎంపీ బాన్సురి స్వరాజ్ తదితరులు పుష్పాంజలి ఘటించారు. దేశ సమైక్యత కోసం పటేల్ చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆయన జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తూ దేశ ప్రజల్లో సమైక్యతా భావాన్ని చాటిచెబుతున్నారు.

ఇంధన సరఫరాలో ఆంక్షలు.. అడ్డంకులు వద్దు!

అట్లాంటా: ప్రపంచ ఇంధన సరఫరాలో ఆంక్షలు, రవాణా మార్గాల్లో అడ్డంకులు సృష్టించడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. చమురు, సహజ వాయువు సరఫరాలో అంతరాయాలు కలిగించడం, ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులు చేయడం వల్ల అంతర్జాతీయ మార్కెట్లలో అస్థిరత పెరుగుతోందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన వాణిజ్యాన్ని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు కొన్ని దేశాలు వ్యూహాత్మక చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. అమెరికాలోని అట్లాంటాలో జరిగిన జీ20 విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

సరఫరాలో అనిశ్చితి.. ధరల్లో అస్థిరత

ప్రపంచం ప్రస్తుతం ఇంధన ఉత్పత్తి కొరత కంటే సరఫరాలో అనిశ్చితి, అంతరాయాలు, ధరల పెరుగుదల వంటి సమస్యలను ఎదుర్కొంటోందని జైశంకర్ పేర్కొన్నారు. ఆంక్షలు, కీలక రవాణా మార్గాల్లో అడ్డంకుల కారణంగా ఇంధన మార్కెట్లలో తరచూ ఒడిదుడుకులు ఏర్పడుతున్నాయని తెలిపారు. వీటి ప్రభావం ముఖ్యంగా తక్కువ ఆదాయ దేశాలపై అధికంగా పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన మార్కెట్లు అందరికీ అందుబాటులో ఉండేలా, సరఫరాలో స్థిరత్వం ఉండేలా జీ20 దేశాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

ఎల్‌పీజీ సరఫరా అత్యంత కీలకం

భారత్‌కు వంట ఇంధనంగా ఉపయోగించే ఎల్‌పీజీ నిరంతరాయంగా, నమ్మకంగా అందుబాటులో ఉండటం అత్యవసరమని జైశంకర్ స్పష్టం చేశారు. కొన్ని దేశాలు చమురు, సహజ వాయువు సరఫరాకు సంబంధించి తమకు అనుకూలంగా మినహాయింపులు ప్రకటించడం అంతర్జాతీయంగా ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఒక దేశం తీసుకునే నిర్ణయాలు ఇతర దేశాలపై చూపే ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయరాదని సూచించారు.

సైనిక పరిష్కారాలు పనిచేయవు

అంతర్జాతీయ సమస్యలకు సైనిక చర్యలు శాశ్వత పరిష్కారం చూపలేవని, దౌత్యపరమైన చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని జైశంకర్ పిలుపునిచ్చారు. సముద్రయాన సిబ్బందిపై దాడులను తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ సముద్ర చట్టాలకు అనుగుణంగా నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించాలని, నౌకలు, నావికులపై దాడులను నిలిపివేయాలని కోరారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణల కారణంగా ఇంధనం, ఆహారం, ఎరువుల సరఫరా వ్యవస్థలపై ఒత్తిడి పెరుగుతోందని చెప్పారు. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు ఈ పరిణామాల భారాన్ని అధికంగా మోస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ సరఫరా వ్యవస్థలు అవసరం

మార్కెట్లలోకి ఉత్పత్తులను అధికంగా మళ్లించడం, సరఫరా గొలుసులను ఆయుధాలుగా ఉపయోగించడం, ఇతర దేశాలకు మార్కెట్ ప్రవేశాన్ని అడ్డుకోవడం వంటి చర్యలు పారిశ్రామిక అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయని జైశంకర్ విమర్శించారు. ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు, పటిష్టమైన సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కీలక ఖనిజాల అన్వేషణ నుంచి రీసైక్లింగ్ వరకు భారత్ ప్రత్యేక జాతీయ మిషన్‌ను అమలు చేస్తోందని వివరించారు. ఇంధన నిల్వలు, స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, జీవ ఇంధనాల అభివృద్ధికి అంతర్జాతీయ పెట్టుబడులు, ఆర్థిక సహకారం పెరగాలని సూచించారు. ఉగ్రవాద ముప్పును కూడా వ్యూహాత్మక కారణాలతో విస్మరించరాదని హెచ్చరించారు.

పలు దేశాల మంత్రులతో ద్వైపాక్షిక చర్చలు

జీ20 సమావేశం సందర్భంగా జైశంకర్ కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించడంపై చర్చించారు. అర్జెంటీనా విదేశాంగ మంత్రి పాబ్లో క్విర్నోతో వాణిజ్యం, కీలక ఖనిజాలు, రక్షణ, అణు సహకారంపై మాట్లాడారు. మెక్సికో విదేశాంగ మంత్రి రాబర్టో వెలాస్కో అల్వారెజ్, బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వియెరా, జర్మనీ విదేశాంగ మంత్రి జోహాన్ వాడెఫుల్‌తోనూ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ పరిణామాలపై చర్చలు జరిపారు.

పదో తరగతి బాలికపై ఉన్మాది దాష్టీకం

రాప్తాడు

ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడుతున్న ఓ యువకుడు, తన ప్రేమను నిరాకరించిందనే అక్కసుతో బాలికపై ఎలక్ట్రిక్ రంపంతో దాడికి దిగడం సభ్య సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. అనంతపురం జిల్లా రాప్తాడు జెడ్పీ హైస్కూల్లో శనివారం ఉదయం 10.20 గంటలకు రెండో పీరియడ్‌లో టీచర్ గణితం పాఠం చెబుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. హేమంత్ అనే యువకుడు ఎలక్ట్రిక్ రంపంతో తరగతి గదిలోకి ప్రవేశించి.. గోపిక (15) అనే పదో తరగతి విద్యార్థినిపై విచక్షణా రహితంగా దాడి చేశాడు.
ఈ దాడిలో ఆమె ముఖంపై తీవ్ర గాయాలుకాగా, కుడిచేయి దాదాపు తెగిపోయింది. అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థిని లక్ష్మీపైనా దాడి చేయడంతో ఆమె కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. రక్తపు మడుగులో పడివున్న విద్యార్థినులను హుటాహుటిన అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ఒళ్లంతా గాయాలే

హేమంత్ జరిపిన పాశవిక దాడిలో గోపిక శరీరమంతా లోతైన గాయాలయ్యాయి. ముఖంపై లోతైన గాయం కావడంతో సగ భాగం పూర్తిగా చెక్కేసినట్లైంది. ఎడమ చేతి ఎముక భాగం విరిగింది. ఎదపై లోతైన గాయమైంది. శరీరం ముందు భాగంలో చాలా చోట్ల రంపపు గాట్లు పడ్డాయి. వీపుపై కూడా లోతైన గాయాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. దాదాపు మూడు గంటలకు పైగా వైద్యులు శ్రమించి బాలికకు శస్త్రచికిత్స చేశారు. అనంతరం శనివారం సాయంత్రం మరింత మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

పోలీసుల అదుపులో నిందితుడు

పాఠశాలలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ధర్మవరం మండలం నాగలూరు గ్రామానికి చెందిన హేమంత్‌గా గుర్తించారు. తల్లిదండ్రులు లేని ఈ యువకుడు కొన్నేళ్లుగా అయ్యవారిపల్లి గ్రామంలోనే సోదరి వద్ద ఉంటూ అనంతపురం శివారులోని టమాటా మండీలో పని చేస్తున్నాడు. బాలికకు బంధువు కూడా. కొంత కాలంగా ప్రేమ పేరుతో బాలికను వేధిస్తున్నాడు. బాలిక నిరాకరించడంతో ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన తర్వాత బైకులో పరారైన నిందితుడు హేమంత్‌ను ధర్మవరం రైల్వే గేటు సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఆ కుటుంబానికి తీరని శోకం..

రాప్తాడు మండలం అయ్యవారిపల్లికి చెందిన వెంకటరాముడు, నరసమ్మ దంపతులకు కుమారుడు, కుమార్తె సంతానం. వెంకటరాముడు ద్రాక్ష తోటల్లో కూలి పనులు, నరసమ్మ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కుమారుడు ఇందువర్ధన్ చదువు మానేసి కడ్డీల కార్మికుడిగా వెళ్తున్నాడు. ఒక్కగానొక్క కుమార్తె గోపికను అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారు. చదువుకుని ఉన్నత స్థాయికి చేరుతుందన్న ఆశలతో పెంచుకుంటున్న బిడ్డపై బంధువే రాక్షసంగా దాడి చేయడం ఆ కుటుంబాన్ని తీరని వేదనలోకి నెట్టింది.

బడిలో భద్రత ఏదీ?

పాఠశాలలో నిర్మాణ పనులు జరుగుతుండటంతో కార్మికుడేమోనని భావించామని, ఘటన సమయంలో వాచ్‌మన్ గేటు వద్ద లేకపోవడంతో నిందితుడు లోపలికి ప్రవేశించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి తెలిపారు. దాడి జరుగుతున్న సమయంలో పిల్లల కేకలతో ఏం జరుగుతోందో అర్థంకాక షాక్‌కు గురయ్యానని వివరించారు. ఈ ఘటనతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పాఠశాలల్లోకి ఎవరు పడితే వారు ప్రవేశించే పరిస్థితి ఎందుకు ఉంది? గేటు వద్ద పటిష్ట నిఘా ఎందుకు లేదు? విద్యార్థుల ప్రాణాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి.

ఉన్మాదిపై చట్టపరమైన చర్యలు : కలెక్టర్

రాప్తాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి విద్యార్థినిపై దాడి చేసిన ఉన్మాదిపై చట్టపరమైన చర్యలు తప్పవని అనంతపురం కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితురాలిని శనివారం మధ్యాహ్నం కలెక్టర్ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు బాలిక ఆరోగ్యంపై ఆరా తీస్తూ పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు.

పాఠశాలల్లోనే భద్రత లేకపోతే ఎలా?

పాఠశాలల్లోనే విద్యార్థుల మాన ప్రాణాలకు రక్షణ లేకపోతే ఇక ఎక్కడ భద్రత ఉంటుందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం అనంతపురం సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గోపికను, ఆమె కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.

108 వాహనం ఆలస్యం

ఉన్మాది హేమంత్ దాడిలో తీవ్రంగా గాయపడిన గోపికా, లక్ష్మీలను ఆస్పత్రికి వెంటనే తరలించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు 108కు ఫోన్ చేశారు. సమస్య తీవ్రతను వివరించారు. అయినా వాహనం రావడం ఆలస్యమైంది. దీంతో ఆందోళనకు గురైన ఉపాధ్యాయులు తొలుత ఆటోను పిలిపించి విద్యార్థినులను అందులో ఆస్పత్రికి తరలించారు. కొంతదూరం వెళ్లిన తర్వాత మార్గమధ్యలో 108 వాహనం రావడంతో ఆటో నుంచి అంబులెన్స్‌లోకి మార్చి ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. అత్యవసర సమయంలో 108 వాహనం సకాలంలో అందుబాటులోకి రాకపోవడం చర్చనీయాంశమైంది.

ముంచుకొస్తున్న మరో తుపాను

-మొదటిపేజీ తరువాయి

అంతరాయం ఏర్పడినా మొబైల్ నెట్‌వర్క్ పనిచేసేలా అన్ని మండల కేంద్రాల్లో డీజిల్ జనరేటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని బీఎస్ఎన్ఎల్ 4,500 టవర్లతో పాటు ఇతర టెలికాం నెట్‌వర్క్‌లకు నిరంతర విద్యుత్ అందించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ అవకాశాలను కూడా పరిశీలించాలని చెప్పారు. అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో 7 వేల మంది సిబ్బంది, 400 యంత్రాలతో విద్యుత్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. వీటిని వేగంగా పూర్తి చేసి అన్ని గృహాలకు విద్యుత్ సరఫరా అందించాలని సీఎం ఆదేశించారు. తుఫాను సమయంలో దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సీఎం ఆదేశించారు. కాకినాడ వద్ద ప్రొటెక్షన్ వాల్‌ను పునరుద్ధరించాలన్నారు. నరసాపురం, కాత్రేనికోన ప్రాంతాల్లో కాలువల పూడిక తొలగించాలని సూచించారు. కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లో నీరు దిగువ ప్రాంతాలకు సజావుగా వెళ్లేలా డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. భవిష్యత్తులో రోడ్లు, కాలువలు ముంపునకు గురికాకుండా ప్రత్యేక ఎస్ఓపీ రూపొందించాలని ఆదేశించారు. ప్రకృతి విపత్తుల నుంచి రైతులను ఆదుకునేందుకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు పంటల బీమాపై విస్తృత అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. వచ్చే సీజన్ నుంచి ప్రతి రైతు బీమా పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. 47 లక్షల మంది రైతులకు చేరువయ్యేందుకు యాప్‌ను వినియోగించుకోవాలని, ప్రకృతి వ్యవసాయంపై చైతన్యం కల్పించాలని చెప్పారు. సాంకేతికతను వినియోగిస్తున్న చాంపియన్ రైతులను గుర్తించాలని సూచించారు. అర్నబ్ తుపాను వల్ల కొబ్బరి, అరటి పంటలకు జరిగిన నష్టంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. కొబ్బరి పంట దెబ్బతిన్న 1,293 హెక్టార్లకు హెక్టారుకు రూ.54 వేల చొప్పున, నేల కొరిగిన, తలలు దెబ్బతిన్న ఒక్కో కొబ్బరి చెట్టుకు రూ.1,500 చొప్పున పరిహారం అందించాలని ఆదేశించారు. సుమారు 1.95 లక్షల కొబ్బరి చెట్లు దెబ్బతిన్నట్లు అధికారులు వివరించారు. అలాగే 15 వేల హెక్టార్లలో దెబ్బతిన్న అరటి పంటకు హెక్టారుకు రూ.35 వేల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో ఐటీ, ఆర్టీజీఎస్ కార్యదర్శి కాటమనేని భాస్కర్, విద్యుత్, విపత్తుల నిర్వహణ శాఖల ఉన్నతాధికారులు, వివిధ టెలికాం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంప్రదాయానికి నాంది!

-మొదటిపేజీ తరువాయి

విధించారని విమర్శించారు. ఈ క్రమంలో తమ పార్టీ అభ్యర్థులపై దాడులు చేసి నామినేషన్ పత్రాలను చించివేశారని, మహిళా అభ్యర్థులనూ వదిలిపెట్టలేదని ఆరోపించారు.

నకిలీ నామినేషన్లతో గందరగోళం

వైఎస్సార్‌సీపీ అధికారిక అభ్యర్థులను నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకుంటూనే, కొందరు ఇతరులు పార్టీ పేరుతో నామినేషన్లు వేశారని జగన్ ఆరోపించారు. దీనివల్ల ప్రతిపక్షానికి కూడా పోటీ చేసే అవకాశం కల్పించినట్లు తప్పుడు అభిప్రాయం కలిగించారని అన్నారు. పార్టీ అధికారిక అభ్యర్థులను నిర్ధారించే ఫారం-ఏ, ఫారం-బీలను సైతం పట్టించుకోలేదని విమర్శించారు.

స్క్రూటినీ పేరుతో తిరస్కరణలు

అన్ని అడ్డంకులను అధిగమించి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులపై ఒత్తిళ్లు తెచ్చారని జగన్ ఆరోపించారు. నామినేషన్లు ఉపసంహరించుకోవాలని బెదిరించడంతో పాటు, అందుకు అంగీకరించని వారి పత్రాలను చిన్నచిన్న కారణాలతో తిరస్కరించారని పేర్కొన్నారు. అభ్యర్థులు సమర్పించిన ధ్రువీకరణ పత్రాలను తొలగించడం లేదా తారుమారు చేయడం ద్వారా లోపాలు సృష్టించారని ఆరోపించారు.

ఫోర్జరీ సంతకాలతో ఉపసంహరణలా?

కొన్ని చోట్ల అభ్యర్థుల అనుమతి లేకుండానే వారి నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు చూపించారని జగన్ పేర్కొన్నారు. సంతకాలను ఫోర్జరీ చేసి ఉపసంహరణ పత్రాలు సమర్పించినా అధికారులు వాటిని ఆమోదించారని ఆరోపించారు. ఈ పరిణామాలపై పోలీసులు, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల యంత్రాంగం పాత్రపైనా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.

స్వతంత్ర దర్యాప్తు జరపాలి

ఎన్నికల ప్రక్రియలో చోటుచేసుకున్నాయని చెబుతున్న ప్రతి ఫిర్యాదుపైనా స్వతంత్ర దర్యాప్తు జరపాలని జగన్ డిమాండ్ చేశారు. నామినేషన్ పత్రాలు, స్క్రూటినీ రికార్డులు, ఉపసంహరణ పత్రాలు, వీడియో ఫుటేజీని భద్రపరిచి పరిశీలించాలని కోరారు. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, అన్యాయంగా ఎన్నికల బరి నుంచి తప్పించిన అభ్యర్థులకు తిరిగి పోటీ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన దశల్లోనూ ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయేమోనని ఆందోళన వ్యక్తం చేశారు. అభ్యర్థులు స్వేచ్ఛగా పోటీ చేసేలా, పోలింగ్ ఏజెంట్లు విధులు నిర్వహించేలా, ఓటర్లు ఎలాంటి భయం లేకుండా ఓటు వేసేలా స్వతంత్ర పర్యవేక్షణ ఉండాలని జగన్ కోరారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం!

-మొదటిపేజీ తరువాయి



మున్సిపాలిటీల్లో పోలింగ్ జరగనుంది. ఇప్పటికే కార్పొరేషన్లలో 118 మంది కార్పొరేటర్లు, మున్సిపాలిటీల్లో 756 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పునేతా వివరించారు. మిగిలిన స్థానాలకు ఓటింగ్ నిర్వహించేందుకు సుమారు 75 వేల మంది సిబ్బందిని విధుల్లో నియమించినట్లు చెప్పారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం

ప్రతి ఓటరూ ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు భద్రత కల్పించినట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తగిన బందోబస్తు ఏర్పాటు చేశామని, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను డీజీపీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. కలెక్టర్లు, ఎస్పీలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటున్నట్లు తెలిపారు.

సీసీ కెమెరాలు.. వెబ్‌కాస్టింగ్

పోలింగ్ కేంద్రాలతో పాటు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాల నిఘా, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు పునేతా చెప్పారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ సరళిపై వివరాలు వెల్లడిస్తామని, ఎక్కడైనా అక్రమాలు చోటుచేసుకుంటే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఓటింగ్ శాతం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.
ఎన్నికల సిబ్బందికి పెరిగిన పారితోషికం
ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ప్రభుత్వం పారితోషికాన్ని పెంచింది. విధి నిర్వహణలో ప్రమాదాలు సంభవిస్తే అందించే పరిహారంలోనూ మార్పులు చేసింది. కేటగిరీల వారీగా గతంలో ఉన్న పారితోషికాలను సవరిస్తూ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ జీవో నంబర్లు 1345, 1346 జారీ చేశారు. దీంతో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అదనపు ఆర్థిక ప్రయోజనం కలగనుంది.

బెజవాడలో త్రిముఖ పోరు

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు కేంద్రబిందువైన విజయవాడ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక రోజురోజుకూ ఉత్కంఠభరితంగా మారుతోంది. అధికార ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ బరిలో నిలవగా, ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్‌సీపీ తరఫున మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మరోసారి పోటీ పడుతున్నారు. అయితే, ఈ ద్విముఖ పోరును అనూహ్యంగా త్రిముఖ సమరంగా మారుస్తూ మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థిగా రంగానికి దిగడం బెజవాడ రాజకీయ వాతావరణాన్ని ఒక్కసారిగా వేడెక్కించింది. వామపక్షాలు , కాంగ్రెస్ పార్టీల ఐక్య మద్దతుతో ఆయన నిర్వహిస్తున్న ప్రచారం సాంప్రదాయ రాజకీయ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది.మాజీ సీపీగా బెజవాడ నగరంపై పరిపూర్ణమైన పట్టు, శాంతిభద్రతలపై స్పష్టమైన అవగాహన ఉన్న ఏబీ వెంకటేశ్వరరావు తన ప్రచారాన్ని ప్రత్యేక శైలిలో నిర్వహిస్తున్నారు. అవినీతి రహిత నగర పాలన, పన్నుల భారం తగ్గించడం, లంచాలు లేని సేవలు అనే నినాదాలతో మేధావులు, మధ్యతరగతి , విద్యాధికుల ఓటు బ్యాంక్‌ను ఆకర్షించేందుకు ఆయన తీవ్రంగా శ్రమిస్తున్నారు. వామపక్ష బలానికి తోడు కాంగ్రెస్ పార్టీ మద్దతు లభించడం, అలాగే సీనియర్ ఐపీఎస్‌గా ఆయనకున్న నిష్కళంకమైన ఇమేజ్ ఏబీవీకి ప్రధాన బలంగా మారాయి. ఏ రాజకీయ పార్టీ బంధాలు లేకుండా, కేవలం విజయవాడ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఆయన విసురుతున్న సవాళ్లు ప్రధాన పార్టీల అభ్యర్థులకు మింగుడుపడటం లేదు.అయితే, ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న వంగవీటి రాధాకృష్ణకు బలమైన ప్రజాదరణ, వంగవీటి కుటుంబానికి నగరంలో ఉన్న అభిమానుల బలగం పెద్ద ప్లస్ పాయింట్. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తనను గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆసక్తికరమైన విషయమేమిటంటే.. రాధాకృష్ణ, ఏబీ వెంకటేశ్వరరావు ఇద్దరూ ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు చేసుకోకుండా అత్యంత హుందాతనంతో ప్రచారం సాగిస్తుండటం ఈ ఎన్నికల ప్రత్యేకతగా నిలిచింది. రాధా సైతం నగరాభివృద్ధికి ఏబీవీ సలహాలు తీసుకుంటా అని ప్రకటించగా, ఏబీవీ కూడా మాది భావజాల పోరాటమే తప్ప వ్యక్తిగతం కాదని స్పష్టం చేశారు.మరోవైపు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రాయన భాగ్యలక్ష్మి బిసి సామాజిక వర్గ సమీకరణాలు, తమ హయాంలో చేసిన అభివృద్ధి పనులనే నమ్ముకుని ముందుకు వెళ్తున్నారు. అయితే, ఓట్ల చీలిక ఎవరికి లాభిస్తుందనేది ఇప్పుడు అసలు ప్రశ్నగా మారింది. నాన్-పొలిటికల్, న్యూట్రల్ ఓటర్లు, మార్పు కోరుకునే వర్గాలు గనక ఏబీవీ వైపు మొగ్గుపడితే కూటమి, వైసీపీ ఓట్ బ్యాంకుల్లో భారీగా గండిపడే అవకాశం ఉంది. బెజవాడ ఓటర్లు ఎప్పుడూ ఊహించని సంచలన తీర్పులకు వేదికగా నిలుస్తారనే చరిత్ర ఉండటంతో, ఏబీవీ గెలుపు అవకాశాలను రాజకీయ విశ్లేషకులు తోసిపుచ్చలేకపోతున్నారు. వంగవీటి రాధా పవర్ కేడర్, రాయన భాగ్యలక్ష్మి పార్టీ క్యాడర్ బలానికి ఎదురీదుతూ ఏబీ వెంకటేశ్వరరావు సృష్టిస్తున్న ఈ ట్రెండ్ బెజవాడ రాజకీయాల్లో కొత్త చరిత్రకు పునాది వేస్తోంది. సంప్రదాయ పార్టీల ధనప్రవాహం, కుల సమీకరణలను దాటుకుని, వామపక్షాల సంపూర్ణ సహకారంతో ఏబీవీ నిజంగానే బెజవాడ పీఠంపై సంచలనం సృష్టిస్తారా లేక కూటమి-వైసీపీల హోరాహోరీ మధ్య స్వతంత్ర హోదాకే పరిమితమవుతారా అనేది పోలింగ్ ఫలితాలు తేల్చనున్నాయి.

రాఘవేంద్రరావు మరదలు, జగపతిబాబు చెల్లెలు.. మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మి అపర్ణ

గుంటూరు

గుంటూరు కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ కుటుంబ నేపథ్యంపై ఆసక్తికర సమాచారం వెలుగుచూసింది. ఆమె విజయాన్ని కాంక్షిస్తూ ఇద్దరు సినీ ప్రముఖులు వీడియో సందేశాలు విడుదల చేశారు. ఆ ఇద్దరూ లక్ష్మీ అపర్ణకు దగ్గర బంధువులుగా చెబుతున్నారు. లక్ష్మీ అపర్ణను గుంటూరు మేయరుగా గెలిపించాలని దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు, ప్రముఖ హీరో జగపతిబాబు ప్రత్యేకంగా వీడియోలు విడుదల చేశారు. రాఘవేంద్రరావు, మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ భర్త కోవెలమూడి రవీంద్ర సోదరులుగా చెబుతున్నారు. అదేవిధంగా లక్ష్మీ అపర్ణ తనకు సోదరి అంటూ స్వయంగా జగపతిబాబు వెల్లడించారు. గుంటూరు టీడీపీ నేత, మాజీ మేయర్ రవీంద్ర అలియాస్ నాని రాజకీయాల్లో చాలా సీనియర్. అయినప్పటికీ ఆయన బంధుత్వంపై గుంటూరు వాసులకు తప్ప రాష్ట్రంలో ఇతర ప్రాంతాల వారికి తెలియదు. తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల పోరులో రవీంద్ర కుటుంబం దిగడంతో ఆయన బంధువులు బయటకు వస్తున్నారు. కోవెలమూడి లక్ష్మీ అపర్ణను గెలిపించాలని కోరుతున్నారు. ఇందులో సినీ ప్రముఖులు అయిన రాఘవేంద్రరావు, జగపతిబాబు విడుదల చేసిన వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి గుంటూరు ప్రజలకు విన్నపం నా చెల్లి లక్ష్మీ అపర్ణ మేయరుగా పోటీ చేస్తున్నారని జగపతిబాబు విడుదల చేసిన వీడియో ఆకట్టుకుంటోందని చెబుతున్నారు. ప్రజలు చాలా తెలివైన వారని, ఎవరిని గెలిపించాలో వారికి బాగా తెలుసు అన్న జగపతిబాబు గత ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించినట్లుగానే లక్ష్మీ అపర్ణను గెలిపించాలని కోరారు. నా చెల్లికి మంచి మనసు ఉంది. సమర్థురాలు అంటూ ఆయన కితాబునిచ్చారు. ఇక జగపతిబాబు చెల్లెలుగా లక్ష్మీ అపర్ణను పరిచయం చేయడంతో వారి మధ్య బంధుత్వంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది ప్రముఖ నిర్మాత వీబీ రాజేంద్రప్రసాద్ కుమారుడైన జగపతిబాబుకు ఇద్దరు సోదరులు మాత్రమే ఉన్నారని సమాచారం.

బెంగళూరు ప్యాలెస్ రగడ.. రాజకీయంగా డ్యామేజ్?

కడప

తెలుగు రాష్ట్రాల రాజకీయంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వైఎస్సార్ కుటుంబంలో ఆస్తుల తగాదాలు ఇప్పుడు చౌరస్తాకు వచ్చాయి. వైఎస్ కుటుంబంలో ఇప్పటికే సరస్వతి పవర్ షేర్లతో పాటు పలు ఆస్తుల వ్యవహారాలు ఎన్‌సిఎల్‌టి కోర్టు మెట్లు ఎక్కగా, తాజాగా బెంగళూరులోని యలహంక ప్యాలెస్ వివాదం సరికొత్త రాజకీయ దుమారాన్ని రేపుతోంది. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మధ్య సాగుతున్న ఈ శత్రుత్వంలో.. వైఎస్సార్ కూతురు షర్మిల తన కుమార్తె అంజలి వివాహ వేడుకను యలహంక ప్యాలెస్‌లో నిర్వహించాలని భావించడం, దానికి జగన్ భద్రతా కారణాలు చెబుతూ అనుమతించకపోవడం రాజకీయ వర్గాల్లో విస్తుపోయేలా చేస్తోంది.ఈ బెంగళూరు ప్యాలెస్ కేవలం ఒక విలాసవంతమైన భవనం మాత్రమే కాదు, వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలోనే కుటుంబం కోసం నిర్మించిన ఆస్తి. గతం నుండి షర్మిల ఇక్కడ సుదీర్ఘకాలం నివాసముండటంతో పాటు, కుటుంబ అవసరాలకు ఇది నిలయంగా మారింది. అందుకే తన కూతురు వివాహ శుభలేఖలలో కూడా షర్మిల వివాహ వేదికగా యలహంక ప్యాలెస్‌ను ముద్రించి ఆహ్వానాలు కూడా పంచారు. అయితే, నా ఇంట్లోకి వివాహ కేటరింగ్, ఈవెంట్ మేనేజర్లు, ఫోటోగ్రాఫర్లు రావడం వల్ల నా భద్రతకు, ప్రైవసీకి తీవ్ర ముప్పు ఏర్పడుతుంది అంటూ జగన్ లేఖ రాయడం, హైదరాబాద్ లోటస్ పాండ్‌ను వాడుకోవాలని సూచించడంపై షర్మిల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ తండ్రి వైఎస్సార్ కట్టించిన ఆస్తిలో తనకూ సమాన హక్కు ఉందని ఆమె వర్గం సెంటిమెంట్ అస్త్రాన్ని బలంగా ప్రయోగిస్తోంది.ఈ వివాదంలో సామాజికంగా, రాజకీయంగా లభిస్తున్న ప్రజాభిప్రాయాన్ని గమనిస్తే, సానుభూతి పవనాలు పూర్తిగా షర్మిల వైపే వీస్తున్నాయి. ఎంత రాజకీయం ఉన్నా, కన్న చెల్లెలి కూతురు పెళ్లికి.. అదీ సొంత మేనకోడలి కళ్యాణానికి ప్యాలెస్‌ను తిరస్కరించడం ఏ రకమైన సంస్కృతి అని నెటిజన్లు, ప్రజలు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఏపీలోని ప్రత్యర్థి పార్టీలు ఎన్డీయే, టీడీపీ నేతలు కూడా జగన్ వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. సొంత చెల్లెలికి, మేనకోడలికి న్యాయం చేయలేని నాయకుడు ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు? అంటూ చంద్రబాబు, నారా లోకేష్ విమర్శలు గుప్పిస్తుండటం వైఎస్సార్‌సీపీని తీవ్ర ఇరకాటంలో పడేసింది.ఇక పొలిటికల్ ఇమేజ్ పరంగా చూస్తే జగన్ మోహన్ రెడ్డికి ఈ ఘటన వల్ల జరిగే నష్టం అంతా ఇంతా కాదు. 2024 ఎన్నికల ఘోర పరాజయం తర్వాత వైఎస్సార్‌సీపీ మళ్లీ పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో, ఇటువంటి పర్సనల్ ఇష్యూస్ జగన్ ప్రజాదరణను మరింత దిగజారుస్తున్నాయి. ముఖ్యంగా కుటుంబ సభ్యులు, వైఎస్ విజయమ్మ కూడా షర్మిల పక్షాన నిలబడటంతో.. జగన్ వద్ద పనిచేస్తున్న రాజకీయ సలహాదారులు, కోటరీ ఆయనకు సరైన సలహాలు ఇవ్వడంలో ఘోరంగా విఫలమవుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సాంకేతిక, చట్టపరమైన, ప్రైవసీ సాకులు చెప్పి మేనకోడలి పెళ్లిని నిరోధించడం కంటే, పెద్ద మనసుతో వేడుకకు అనుమతిస్తే రాజకీయంగా పాయింట్లు స్కోర్ చేసే అవకాశం ఉండేదన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.జగన్ వైఖరి వెనుక ఉన్న పట్టుదల లేదా మంకుపట్టుదల ఆయనను రోజురోజుకూ జనాల్లో ప్రతికూల నాయకుడిగా నిలబెడుతోంది. నేను చెప్పిందే వేదం, నా మాటే శాసనం అనే దోరణి రాజకీయంలోనైనా, కుటుంబంలోనైనా దెబ్బతీస్తుందనేది ఈ ఉదంతం నిరూపిస్తోంది. ఒకవేళ భద్రతే కారణమైతే పగడ్బందీ సెక్యూరిటీ అరెంజ్‌మెంట్స్ చేసుకుని పెళ్లి జరిపించే అవకాశాలు ఉన్నప్పటికీ.. అంతగా భీష్మించుకుని కూర్చోవడం వల్ల వైఎస్సార్ అభిమానుల్లో సైతం జగన్ పట్ల తీవ్ర నైతిక అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ బెంగళూరు ప్యాలెస్ వివాదం కేవలం ఒక ఇల్లు లేదా కళ్యాణ వేదికకు పరిమితమైన సమస్య కాదు. వైఎస్ కుటుంబంలో ఏర్పడిన ఆస్తులు, రాజకీయ వారసత్వ పోరు క్లైమాక్స్‌కు చేరిందనడానికి ఇది స్పష్టమైన సంకేతం. సలహాదారుల లోపమో లేక సొంత పట్టుదలలో కానీ, ఈ వివాదంలో జగన్ తన ఇమేజ్‌ను మరింత డ్యామేజ్ చేసుకుంటుంటే.. షర్మిల మాత్రం బాధితురాలిగా ప్రజా సానుభూతిని కూడగట్టుకోవడంలో ముందంజలో ఉన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఆస్తుల రగడ కోర్టుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో, వైఎస్సార్‌సీపీపై ఎలాంటి రాజకీయ ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

రాజకీయాల్లో బంధువులు... వేర్వేరు పార్టీల్లో కుటుంబసభ్యులు

విజయవాడ

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సమరం రక్త సంబంధీకులు, బంధువుల మధ్య హోరాహోరీ పోరుగా రూపాంతరం చెందింది. రాజకీయ సమీకరణాలు, రిజర్వేషన్ల కేటాయింపుల పుణ్యమాని ఒకే కుటుంబానికి చెందిన వారు వేర్వేరు జెండాలు పట్టుకుని ఒకరిపై ఒకరు పోటీకి సిద్ధమవడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఎన్నికల వేళ పల్లెల్లో నెలకొన్న ఈ విచిత్రమైన వాతావరణం ఓటర్లతో పాటు స్థానికంగా హాట్ టాపిక్ అవుతోంది. మహిళా రిజర్వేషన్ అయిన చోట భార్యాభర్తలు కలిసి పోటీ చేస్తుంటే, మరికొన్ని చోట్ల ఒకే కుటుంబం నుంచి ఒకే స్థానానికి పోటీపడుతూ పదవి తమ గుమ్మం దాటకుండా చూపుకుంటున్నారని వ్యాఖ్యానిస్తున్నారు

swarna sagaram_Swarna sagaram.qxd 10/31/2026 10:16 PM Page 1

ప్రజా సమస్యలపై మండల పరిషత్‌లో ప్రజాగళమై నిలుస్తా!

సగుటూరు సెగ్మెంట్ అభివృద్ధే లక్ష్యం.. ఒక్క అవకాశం ఇవ్వండి: యనమల శోభ

ఓజిలి (స్వర్ణ-సాగరం),అక్టోబర్ 31:



తిరుపతి జిల్లా ఓజిలి మండలం సగుటూరు సెగ్మెంట్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యనమల శోభ తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆమె తన అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా యనమల శోభ మాట్లాడుతూ.. సగుటూరు సెగ్మెంట్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వారి గొంతుకగా మండల ప్రజా పరిషత్‌లో తన గళాన్ని వినిపిస్తానని స్పష్టం చేశారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ తదితర మౌలిక సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. పదవిని హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావిస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.నవతరానికి ఒక అవకాశం కల్పించాలని, ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ముందుకొచ్చిన తనకు ప్రజలు ఆశీర్వాదం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత, మహిళలు, బడుగు బలహీన వర్గాల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, సెగ్మెంట్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో బడుగు, బలహీన వర్గాలకు అందించిన సంక్షేమాన్ని ప్రజలు గుర్తుంచు కోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని యనమల శోభ ఓటర్లను కోరారు.

RNI : APTEL/26/A2367 OFFICE : 9440352036
SWARNA SAGARAM TELUGU DAILY
స్వర్ణసాగరం
తిరుపతి తెలుగు దినపత్రిక
చిత్తూరు | నెల్లూరు | అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

పెస్టిసైడ్స్ దుకాణం వారి తప్పుడు మందు ఎఫెక్ట్..ఎండిన మిరప తోట

వెన్నారంలో ఎకరాంనర పంట నష్టం

దుకాణం ముందు ఆందోళనకు రైతు కూలి సంఘం హెచ్చరిక

స్వర్ణ సాగరం,అక్టోబర్ 31 దోర్నకల్



ఆరుగాలం శ్రమించి సాగు చేసిన మిరప తోట తప్పుడు పురుగు మందు వల్ల ఎండిపోవడంతో ఓ రైతు కన్నీరు మున్నీరవుతున్నాడు. మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండల పరిధిలోని వెన్నారం గ్రామానికి చెందిన రైతు బత్తిని రమేష్ తన మిరప తోటలో నల్లి తెగులు నివారణ కోసం ఖమ్మంలోని ఓ ఫెర్టిలైజర్ దుకాణంలో మందులు కొనుగోలు చేశాడు.అయితే నల్లి మందు ప్యాకెట్‌కు బదులు గడ్డి మందు ప్యాకెట్ ఇచ్చారని ఆరోపించారు. దీనిని గమనించని రైతు తోటపై పిచికారి చేయడంతో రోజురోజుకూ చెట్లు మాడిపోయాయి. మోసపోయానని గ్రహించిన రైతు దుకాణదారుడిని నిలదీయగా సరైన స్పందన రాలేదు.దీనిపై సమాచారం అందుకున్న మండల వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్ శనివారం క్షేత్రస్థాయిలో మిరప తోటను పరిశీలించారు.ఉద్యానవన శాఖ అధికారితో కలిసి పంట నష్టంపై ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రైతు రమేష్,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకన్న మాట్లాడుతూ.. చేతికందే పంటను నాశనం చేసిన ఫెర్టిలైజర్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని బాధిత రైతుకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సదరు దుకాణం ముందు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. రైతు సంఘం మండల కార్యదర్శి బొబ్బ వెంకటరెడ్డి,సర్పంచ్ జక్కుల కౌసల్య, మాజీ సర్పంచ్ బోయినపల్లి వెంకన్న, గ్రామ రైతు సంఘం నాయకులు పొన్నం శ్రీనివాస్,బోయినపల్లి దేవేందర్,బత్తిని ఉపేందర్,చింతల కనకయ్య,కొప్పుల లచ్చయ్య,కోటగిరి పుల్లయ్య,చింతల వెంకన్న, బోయినపల్లి ఉపేందర్,బోయినపల్లి దేవేందర్ తదితరులున్నారు.

"కల్తీ మద్యం ""సంస్కృతి ""తనది కాదు"

ఈదూరుఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి మాజీ మంత్రికాకాణి"పై"వాడి వేడి" "చురకలు"



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 31

కల్తీ మద్యం సంస్కృతి తనది కాదని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాజీ మంత్రి కాకాణిపైపరోక్షంగా చురకలు అంటించారు.మండలంలోని ఈదూరుగ్రామంలో శనివారం జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగాఅభ్యర్థులు జానా రజినివెంపులూరు మనోహర్ లనుగెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో దాదాపు 11 కోట్లకు పైగా అభివృద్ధి సంక్షేమం ఇతర పనులకు దాదాపు ఏడు కోట్లకు పైగాఖర్చు పెట్టి నట్లు వివరించారు.అన్ని రాష్ట్రాల్లో కంటే పించన్ల పంపిణీలోఏపీ అగ్రస్థానంలో ఉందన్నారు. కూటమిపాలనలోముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువనేత నారా లోకేష్ తోపాటు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో రాష్ట్రం ఆగ్రగామిగాముందుకు పోతుందన్నారుమాజీ మంత్రి కాకాణిపైపరోక్షమర్శలు చేశారు.ఈ ప్రచారంలో స్థానిక టిడిపి నేత కోడూరు సాగునీటి సంఘం అధ్యక్షులురాపర్ల బాబు నాయుడు అనిల్ చౌదరి స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

అమ్మవారి ఆరాధనకు ముస్తాబవుతున్న కర్రబల్లవోలు

నవంబర్ 2 నుంచి మూడు రోజులపాటు

వెంకటాంబ అమ్మవారి 26వ ఆరాధన బ్రహ్మోత్సవాలు



ఓజిలి(స్వర్ణ-సాగరం)అక్టోబర్ 31:

ఆధ్యాత్మిక శోభతో కర్రబల్లవోలు గ్రామం పులకించనుంది.గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ వెంకటాంబ అమ్మ వారి 26వ మహా సమాధి ఆరాధన బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిం చేందు కు ఆలయ కమిటీ,గ్రామస్థులు సన్నాహాలు చేస్తున్నారు.నవంబర్ 2,3,4 తేదీల్లో మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలు ప్రత్యేక పూజలు, భజనలు, హోమాలు, కోలాటాలు, గ్రామోత్సవంతో భక్తులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లనున్నాయి.

భజనలతో ప్రారంభం..పూజలతో ఆధ్యాత్మిక సందడి

నవంబర్ 2న ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రధాన కలశస్థాపన, మహాన్యాసం, మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం అనంతరం మధ్యాహ్నం నెల్లూరు వారి భజన కార్యక్రమం జరగనుంది. సాయంత్రం ముమాయపాళెం గ్రామానికి చెందిన శ్రీ శీతలాంబ బృందం భజనలు, శ్రీ వేంకటేశ్వర స్వామి గ్రామసంకీర్తన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

రెండో రోజు హోమాలు..భక్తి కార్యక్రమాలు

నవంబర్ 3న గోపూజ, నిత్యదేవతార్చన, అష్టోత్తర శతనామ పూజలతో పాటు ఉదయం విన్నమాల గ్రామ భక్తుల ఆధ్వర్యంలో భజనలు, అమ్మవారి నామస్మరణ జరగనున్నాయి.సాయంత్రం హోమం,మహా పూర్ణాహుతి నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు సగుటూరు గ్రామ ప్రజలు ఉభయదాతలుగా వ్యవహరించనున్నారు.రాత్రి తాళ్లపాయపాడు గ్రామ భక్తుల ఆధ్వర్యంలో భజనలు నిర్వహించనున్నారు.

చివరి రోజు గ్రామోత్సవమే ప్రత్యేక ఆకర్షణ

నవంబర్ 4న గణపతి పూజ,నిత్య ఆరాధన,అష్టోత్తర శతనామ పూజ,మంత్రపుష్పం,కలశ ఉద్వాసన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం కోలాటాలు, భజనలు, అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది. సాయంత్రం 6 గంటలకు కర్రబల్లవోలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించనున్నారు.మూడు రోజుల పాటు జరిగే ఈ పవిత్ర ఆరాధన బ్రహ్మోత్స వాల్లో భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు గ్రామప్రజలు,భక్తులు సహకరించాలని వారు పిలుపునిచ్చారు.

ఇనుగుంట సెగ్మెంట్ అభివృద్ధికి కూటమి కృషి..!!

పాదర్తి కవితకు ఒక్క అవకాశం ఇవ్వండి..ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాం

సైకిల్ గుర్తుపై ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించండి.. పాదర్తి ప్రకాష్ నాయుడు

ఓజిలి(స్వర్ణ-సాగరం)అక్టోబర్ 31





తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఇనుగుంట ఎంపీటీసీ సెగ్మెంట్‌లో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాదర్తి కవితకు ప్రజలు ఒక్క అవకాశం కల్పించాలని ఆమె భర్త,టీడీపీ నాయకుడు పాదర్తి ప్రకాష్ నాయుడు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని, ముఖ్యంగా రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో ఇనుగుంట సెగ్మెంట్‌లోని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సంబంధిత అధికారుల, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చొరవ చూపుతామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి అడుగులోనూ ప్రజలకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

రైతులకు అండగా నిలిచే నాయకత్వానికి మద్దతు

రైతుల సంక్షేమం విషయంలోనూ ప్రకాష్ నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ప్రచారంలో పాల్గొన్న రైతులు పేర్కొన్నారు. విత్తనాల నుంచి ఎరువుల వరకు వ్యవసాయ అవసరాల్లో రైతులకు అండగా నిలుస్తున్న ఆయనకు తాము మద్దతుగా ఉంటామని పలువురు రైతులు,స్థానిక ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భం గా పాదర్తి ప్రకాష్ నాయుడు మాట్లాడు తూ తన సతీమణి పాదర్తి కవితకు ఒక్క అవకాశం కల్పించి ప్రజాసేవ చేసే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.నవంబర్ 5వ తేదీన జరగనున్న ఎంపీటీసీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి పాదర్తి కవితను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ప్రచార కార్యక్రమంలో పాదర్తి ప్రకాష్ నాయుడుకు, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ తమ మద్దతు తెలియజేశారు. ప్రచారంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కాటూరు ఫణిందర్ రెడ్డి,మహిళలు,యువకులు, రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వెంబలూరు వైఎస్ఆర్సీపి ఎంపీటీసీ పాయసం శివశంకర్ సుడిగాలి పర్యటన

ఎంపీటీసీ అభ్యర్థి పాయసం శివశంకర్ ,జడ్పీటీసి అభ్యర్థి రాపూర్ మహేష్ సభ్యులను గెలిపించాలంటూ ప్రచారం

ప్రచారంలో పులకంటి రామారావు , తమ్మిశెట్టి శ్రీనివాసులు, కుంచం కోటేశ్వరరావు, తిరుపతి కోటేశ్వరరావు, పులకంటి జగదీశ్వరరావు పాల్గొన్నారు

ప్రచారంలో వైఎస్ఆర్ సీపీకి భారీగా వచ్చిన స్పందన



స్వర్ణసాగరం డక్కిలి (31/10/26)

డక్కిలి మండలం తిరుపతి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాలు విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో వెంబలూరు పంచాయతీ మిట్ట వడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం పులకంటి రామారావు ఆధ్వర్యంలో ఎంపీటీసీ పాయసం శివకుమార్ ,జడ్పీటీసీ అభ్యర్థి రాపూర్ మహేష్ అభ్యర్థులను గెలిపించాలంటూ ఇంటింటికి తిరిగి కర పత్రాలను పంచారు.ఈ ప్రచారంలో గ్రామస్తులు వారికి ఘన స్వగతం పలికారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ పంచాయితీలో అభివృద్ధి కనుమరుగైంది దానిని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలంటూ ఎంపీటీసీ అభ్యర్థి పాయసం శివశంకర్ అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి సాంబశివ, తమ్మిశెట్టి వెంకటయ్య, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి కోటేశ్వరరావు, గ్రామ ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.ద

జాతీయ ఏకతా దినోత్సవం.



బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణ సాగరం అక్టోబర్ 31

భారత తొలి ఉప ప్రధాని గృహ మంత్రి భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని శనివారం భారత ప్రభుత్వం జాతీయ ఏకతా దినోత్సవ నిర్వహిస్తున్నారు ఈసందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం శ్రీ గోపాలకృష్ణయ్య పాఠశాలలో నిర్వహించారు. స్వాతంత్రం అనంతరం బ్రిటిష్ వాళ్ల కుటిల నీతితో స్థానిక సంస్థానాలకు రాజులకు స్వాతంత్రం ఇచ్చి ఈ దేశాన్ని విడిచి పోతూ కూడా ముక్కలు చేయాలని ప్రయత్నం చేశారు ఆ ప్రయత్నాన్ని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 350 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యత ను కాపాడిన గొప్ప దేశభక్తుడు. వారి జయంతి సందర్భంగా మనమందరం దేశ ఐక్యతకు పాటుపడాలని అన్నారు కరస్పాండెంట్ నేలనూతల శ్రీధర్. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ సురేఖ గిరిజ మాధవి మేడం విజయ సునీత అనిత పాల్గొన్నారు.

డోర్నకల్లో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు





స్వర్ణసాగరం అక్టోబర్ 31 దోర్నకల్:

భారతదేశ ఉక్కు మహిళ, దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుమేర్ జైన్ కొనియాడారు. ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని దోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు.దేశ సేవలో ఆమె చేసిన త్యాగాలు, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధ శ్రీనివాస్,మల్లం అనిల్, వాంకుడోత్ వీరన్నరెడ్డబోయిన శంకర్,సుశీల్ కుమార్ జైన్, సత్య నారాయణ, ప్రవీణ్ బాబు,రమేష్, సలీమ్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఇందిరాగాంధీకి ఘన నివాళులర్పించారు.

కొమరిక గ్రామంలో గూడూరు శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి పొట్లూరి విమలకు మద్దతుగా ఇంటింటి ప్రచారం



కొమరిక గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి పొట్లూరి విమలకు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమానికి గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు గూడూరు శివకుమార్ రెడ్డి నాయకత్వం వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను కలుసుకుని, ఎంపీటీసీ అభ్యర్థి పొట్లూరి విమలకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

swarna sagaram_Swarna sagaram.qxd 10/31/2026 10:16 PM Page 2

సి. హేమావతి చిన్నకాంపల్లిలో ప్రచార జోరు

కూటమి నాయకులను అఖండ విజయంతో గెలిపించండి మండల అధ్యక్షుడు







ఐరాల, స్వర్ణ సాగరం అక్టోబర్ 31 :

ఐరాల మండలం, చిన్నకాంపల్లి గ్రామంలో కూటమి బలపరిచిన అభ్యర్థులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. జరగనున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఐరాల మండలం, కాణిపాకం ఎంపీటీసీ అభ్యర్థిగా సి. హేమావతి సైకిల్ గుర్తు మరియు జడ్పీటీసీ అభ్యర్థిగా ఎం. మహేష్ గాజు గ్లాసు గుర్తు లకు మద్దతుగా ప్రచారం చేశారు. తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై, గాజు గ్లాసు గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా బిజేపి సీనియర్ నాయకులు బి.పరదేశి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని మంత్రి మోదీ నాయకత్వంలోనే రాష్ట్రం, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఐరాల మండలం మండల అధ్యక్షుడు గంగారాపు హరిబాబు నాయుడు మాట్లాడుతూ కూటమి నాయకులకి మీ అక్క అమూల్యమైన ఓట్లను వేసి అభివృద్ధికి సహకరించాలని ప్రచారంలో ఓటర్లకు హరిబాబునాయుడు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కుట్టి రెడ్డి, భరత్, వెంకటేష్, చలపతి మరియు చిన్నకాంపల్లి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు ఇంటింటా ప్రచారం చేసి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బూరుగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా అక్టోబర్ 31

హుజూర్ నగర్ పరిధిలోని బూరుగడ్డ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టంపై శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హుజూర్ నగర్ కోర్టు న్యాయమూర్తి హాజరై ప్రసంగించారు.విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని,తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని న్యాయమూర్తి సూచించారు.చిన్న వయసు నుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ,సమాజంలో గౌరవప్రదమైన స్థానాల్లో స్థిరపడాలని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థినులు మేరీగా కావ్య,హర్షితలు న్యాయమూర్తికి భారత రాజ్యాంగ ప్రతిని అందజేశారు.ఈ సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్మపల్లి హరిజనవాడలో వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి ప్రచారం

జనసందోహం మధ్య కొనసాగిన పాయసం శివశంకర్ ఎన్నికల ప్రచారం





స్వర్ణ సగరం డక్కిలి (31/10/26)

కమ్మపల్లి హరిజనవాడ గ్రామంలో వెంబులూరు సెగ్మెంట్ వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి పాయసం శివశంకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఆయనకు మద్దతుగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రచారంలో పాల్గొన్నారు. జనసందోహం మధ్య ప్రచారం కొనసాగడంతో గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు. వెంబులూరు సెగ్మెంట్ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అభ్యర్థి పాయసం శివశంకర్ ప్రజలను కోరినట్లు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో వైసీపీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొనడంతో కమ్మపల్లి హరిజనవాడలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఆదరించాలని పాయసం శివశంకర్ ఓటర్లను అభ్యర్థించారు.

వేము ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఆరు రోజుల AICTE ఆటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఘనంగా ముగింపు





స్వర్ణ సాగరం పూతలపట్టు అక్టోబర్ 31

పూతలపట్టు మండలం పి. కొత్తకోట సమీపంలోని వేము ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఏఐసీటీఈ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ అకాడమీ ఆధ్వర్యంలో, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం నిర్వహించిన ఆరు రోజుల బేసిక్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ శనివారం ఘనంగా ముగిసింది.AI-Driven Integration of Green Hydrogen and Renewable Energy for Advanced Sustainable Electric Vehicle Solutions: Emerging Trends, Key Challenges, and Future Opportunitiesఅనే అంశంపై అక్టోబర్ 26 నుంచి 31వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆరు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రీన్ హైడ్రోజన్ సాంకేతికత, పునరుత్పాదక ఇంధన వనరులు, ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులు, భవిష్యత్తు అవకాశాలు తదితర అంశాలపై నిపుణులు తమ విలువైన పరిజ్ఞానాన్ని పంచుకున్నారు.ప్రముఖ విద్యాసంస్థలు మరియు పరిశ్రమలకు చెందిన నిపుణులు వివిధ సాంకేతిక అంశాలపై తమ అనుభవాలను, పరిశోధన ఫలితాలను మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పాల్గొన్న అధ్యాపకులతో పంచుకున్నారు. ముఖ్యంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడంలో AI వినియోగం, హైడ్రోజన్ నిల్వ, రవాణా మరియు AI ఆధారిత సుస్థిర ఎలక్ట్రిక్ వాహన వ్యవస్థలలో నూతన అవకాశాలపై ప్రత్యేకంగా చర్చించారు.ఈ కార్యక్రమ ముగింపు వేడుకకు కళాశాల ప్రిన్సిపాల్ డా. నవీన్ కిలారి ముఖ్య అతిథిగా, వైస్ ప్రిన్సిపాల్ డా. డి. చంద్రశేఖర్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భవిష్యత్తులో ఇంధన రంగంలో గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన వనరులు మరియు కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అధ్యాపకులు ఇటువంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ బోధన, పరిశోధన మరియు విద్యార్థుల ప్రాజెక్టులలో అన్వయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహక బృందాన్ని వారు అభినందించారు .ఖీణ్ణా కోఆర్డినేటర్లు డా. ఎ. హేమశేఖర్ మరియు కో-కోఆర్డినేటర్ శ్రీ ఎం. మురళి కార్యక్రమ నిర్వహణలో తమ అనుభవాలను పంచుకుంటూ, ఆరు రోజుల పాటు జరిగిన సాంకేతిక కార్యక్రమాల ముఖ్యాంశాలను వివరించారు. ఈ కార్యక్రమ విజయానికి సహకరించిన కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, వనరుల నిపుణులు, అధ్యాపకులు మరియు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఖీణ్ణాలో పాల్గొన్న అధ్యాపకులు తమ అభిప్రాయాలను (Feedback) తెలియజేస్తూ, ఆరు రోజుల కార్యక్రమం ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన అంశాలు మరియు బోధనా పద్ధతులపై విలువైన అవగాహన పొందామని తెలిపారు. నిపుణుల ప్రసంగాలు, ప్రశ్నోత్తర కార్యక్రమాలు మరియు సాంకేతిక చర్చలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.చివరగా నిర్వాహకులు వనరుల నిపుణులకు, పాల్గొన్న అధ్యాపకులకు, కళాశాల యాజమాన్యానికి మరియు కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఆరు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే కాకుండా, భవిష్యత్తులో నూతన పరిశోధనలు, ఆవిష్కరణలు మరియు సుస్థిర ఇంధన రంగంలో మరిన్ని అవకాశాలకు మార్గదర్శకంగా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి అభివృద్ధికి సహకరించండి

ప్రజల ఆశీర్వాదమే లక్ష్యంగా ప్రతాప్ రెడ్డి ప్రచారం





ఐరాల,స్వర్ణ సాగరం అక్టోబర్ 31 :

ఐరాల మండలం స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కామి నాయన పల్లి సెగ్మెంట్ అభ్యర్థి ప్రతాప్ రెడ్డి ప్రజల ముందుకు వస్తున్నారు. సైనికుడిగా దేశానికి సేవలందించిన ఆయన, ఇప్పుడు ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయ రంగంలో అడుగుపెట్టారు.ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని తెలియజేస్తున్నారు.ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రతాప్ రెడ్డి ని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీర్వాదం, మరియు భరోసా తనకుందని తెలియజేశారు. గ్రామాల్లో ప్రజలు ప్రచారానికి వెళితే అడుగడుగున బ్రహ్మ రథం పడుతూ ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రజలతో మాట్లాడుతూ మీకు సేవ చేసే అవకాశం నాకు కల్పించండి అని కోరారు.

గణనాథుని సేవలో శ్రీశైలం దేవస్థానం ఈవో

స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన ధనపాల్



కాణిపాకం, స్వర్ణ సాగరం అక్టోబర్ 31:

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ఈ.వో శ్రీనివాస రావు , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

గణనాథుని నిత్య అన్నదానం ట్రస్ట్ కు విరాళం

స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు



కాణిపాకం, స్వర్ణసాగరం అక్టోబర్ 31 :

కానిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదానం ట్రస్ట్ కి విరాళం 1,00,116 రూపాయలు, దాత రత్న శంకర్ , శ్రీకాకుళం వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

మీ ఓటు మీ ప్రాంత భవిష్యత్ ను నిర్ణ ఇస్తుంది .

కూటమి అభ్యర్థుల ను గెలిపించండి . యస్సి సెల్ ప్రెసిడెంట్ .వి సాధు



స్వర్ణ సాగరం కె వి బి పురం:

ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం, మరియు సుపరీ పాలన కొనసాగడానికి, స్థానిక సంస్థల ఎన్నికలో కూటమి ప్రభుత్వన్నీ అఖండ మెజారిటీ తో గెలిపించాలని , , రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తిస్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అభ్యర్థ లను ఎందుకు గెలిపించి,? కేంద్రంలో రాష్ట్రంలో స్థానికంగా ఒకే పాలన ఉంటే , అభివృద్ధికి ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయి , కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి నిధుల తీసుక రావడం , వాటిని స్థానిక , అభివృద్ధి పనులకు సక్రమంగా వినియోగించడం, మరింత సులభం అవుతుంది. మౌళిక సదుపాయాలు,రహదారులు, త్రాగునీరు,పారిశుధ్యం, వంటి ప్రజా అవసరాలకు ప్రాధాన్యం లభిస్తుంది. అభివృద్ధి పనుల్లో సమన్వయం పెరిగి , ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి, మీ ఓటు మీ ప్రాంత భవిష్యత్ ను నిర్ణ ఇస్తుంది కాబట్టి ఓటు వేసేముందు ఆలోచించి ఓటు వేయండి భివృద్ధికి కూటమిని గెలిపించండి.

నేడే నెల్లూరు నగరపాలక సంస్థ ఎన్నికలు



నెల్లూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 31

నెల్లూరు నగరపాలక సంస్థ ఎన్నికలు ఆదివారం పోలింగ్ నిర్వహించను న్నారుమొత్తం కార్పొరేషన్ లో డివిజన్లు 72మొత్తం ఓటర్లు4 ,89,351పురుషులు 2,37,972మహిళలు 2,51293ఇతరులు 86 పోటీలో ఉన్న అభ్యర్థులు 271పోలింగ్ బూతులు 509 సమశ్యాత్మక ప్రాంతాలు 126అత్యంత సమశ్యాత్మకప్రాంతాలు 36మేయర్ అభ్యర్థులుగా టిడిపి నుంచి పోలూరు రూప్ కుమార్‌వైకాపా నుంచి ఆనం విజయకుమార్ రెడ్డి

వైకాపా అభ్యర్థిని గెలిపించండి గుండాల



మనుబోలు స్వర్ణ సాగరం

కట్టుపల్లి కొలనుకుదురు ఎంపీటీసీ వైకాపా అభ్యర్థి నిరంజన్ గెలిపించాలని వైసీపీ యువనేత గుండాల ఆదినారాయణ ఓటర్లను వేడుకున్నారు శనివారం కట్టువపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేసి గతంలో వైసిపి చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి ఓటర్లకు వివరించారు మాజీ మంత్రి కాకాని నాయకత్వంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు గ్రామాన్ని బులుగు మయం చేశారు కట్టుపల్లి సెగ్మెంట్లో గెలిచి కాకానికి బహుమతిగా ఇస్తామని భరోసా వ్యక్తం చేశారు కాన్వెస్టింగ్ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా చేయడం విశేషం జానకి రెడ్డి ధనుంజయ రెడ్డి మనోహర్ రెడ్డి మాజీ ఎంపిటిసి వెంకట రమణయ్య విజయ్ రెడ్డి రవి నరసింహులు గిద్దలూరు వెంకటేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

swarna sagaram_Swarna sagaram.qxd 10/31/2026 10:16 PM Page 3

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నాం

ఆశీర్వదించి తమ అభ్యర్థులను గెలిపించండి

మనుబోలు స్వర్ణ సాగరం

చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామానికి కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి అభివృద్ధి చేయడంతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలను అందించామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలంటూ స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. మండల పరిధిలోని బద్వేల్ ఎంపీటీసీ పరిధిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో కేంద్రప్రభుత్వం స్థానిక సంస్థలకు ఇచ్చిన నిధులను రివర్స్ స్విచ్ ద్వారా వెనక్కు లాక్కునేవడంటూ విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థానిక సంస్థలు నిధులు వెనక్కి మళ్లించే ప్రశ్న లేదంటూ



మాట మీద నిలబడ్డారని తెలిపారు. మాజీ మంత్రి కాకాణి అతని పార్టీ నాయకులు ఇరిగేషన్ పనులు చేయకుండానే కోట్లాది రూపాయల బిల్లులు చేసి దోచుకున్నారని, తాము అధికారంలోకి వచ్చి రైతులకు అవసరమైన ఇరిగేషన్ పనులు చేసి ఎక్కడ అవినీతి తావు లేకుండా బిల్లులు చెల్లించామన్నారు.చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చారని అన్నారు. రూ. 4వేల పింఛను, పాఠాశాల్లో ఎంత మంది ఉన్న అందరికి రూ.15 వేలు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఉచితంగా మూడు సిలెండర్లు తదితర సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. వీటితోపాటు అభివృద్ధి కూడా చేస్తున్నామన్నారు. ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులను ఆశీర్వదించి తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో అభివృద్ధి మరింత జోరుగా సాగుతుందన్నారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చారని అన్నారు. రూ. 4వేల పింఛను, పాఠాశాల్లో ఎంత మంది ఉన్న అందరికి రూ.15 వేలు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఉచితంగా మూడు సిలెండర్లు తదితర సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. వీటితోపాటు అభివృద్ధి కూడా చేస్తున్నామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు జడ్పిటిసి స్థానాలతో పాటు మరో ఐదు ఎంపీపీ స్థానాలు కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులను సాధించుకుంటామన్నారు. ఈ ప్రచారంలో ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

6, 29వ వార్డులలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి







కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 31

కనిగిరి పురపాలక సంఘ పరిధిలోని 6వ మరియు 29వ వార్డులకు సంబంధించి రేపు అనగా 01-11-2026 (ఆదివారం) ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పురపాలక సంఘ కమీషనర్ ఉ అసిస్టెంట్ ఎన్నికల అధికారి పి. శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ, 29వ వార్డుల పరిధిలో మొత్తం 3 (మూడు) పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు 2 రూట్లను ఏర్పాటు చేసి, ఎన్నికల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు మొబైల్ టీమ్‌లను కూడా నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల విధుల నిర్వహణ కోసం మొత్తం 24 మంది పోలింగ్ సిబ్బందిని నియమించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కమీషనర్ తెలిపారు. శనివారం కంభం రోడ్డు లోని ఎ.ఎం.సి మార్కెట్ కార్యాలయం లో ఎన్నికలు జరిగే వార్డులకు పోలింగ్ సామాన్లు, బ్యాలట్ పేపర్లు , బ్యాలట్ బాక్స్ తదితర సామాగ్రిని ఆయా పోలింగ్ స్టేషన్ ల సిబ్బందికి అందచేశారు. ఆదివారం జరిగే 6వ మరియు 29వ వార్డుల పరిధిలోని ఓటర్లందరూ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములై, తమ అమూల్యమైన ఓటు హక్కును ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల లోపు వినియోగించుకోవాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు. ఓటర్లు తమ ఓటరు సమాచార స్లిప్ (ఎలక్షన్ స్లిప్) లేదా ఎన్నికల సంఘం అనుమతించిన ప్రభుత్వ గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని తప్పనిసరిగా వెంట తీసుకు రావాలి. పోలింగ్ కేంద్రాల లోపలికి సెల్‌ఫోన్లు, వాటర్ బాటిళ్లు, అగ్గిపెట్టెలు, సిగరెట్లు తదితర నిషేధిత వస్తువులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించరని తెలిపారు. ఓటర్లు అత్యవసర సందర్భముగా సెల్ ఫోన్ తీసుకొని వస్తే పోలింగ్ సెంటర్ నందు ప్రత్యేక సెల్ కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంత ఎన్నికలకు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలందరూ ఎన్నికల అధికారులకు సహకరించాలని కమీషనర్ కోరడమైనది.

ప్రజలకు సంక్షేమం జరగాలంటే ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలి

:- వెలిగండ్ల వైసీపీ జడ్పిటిసి అభ్యర్థి కటికల వెంకటరత్నం జోరుగా ప్రచారం

వైసీపీకి ఓటు వేద్దాం విలియనులను అభివృద్ధి చేసుకుందాం అనే నినాదంతో మండలంలో ఎన్నికల





కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 31

వెలిగండ్ల మండలాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేస్తానని వైఎస్సార్సీపీ జడ్పీటీసీ అభ్యర్థి కటికల వెంకటరత్నం పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుడిపాటిపల్లి, నాగులవరం, గ్రామల లో ఆయన 'గడప గడపకు' తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్సీపీని గెలిపించాలని ఓటర్లను కోరారు తద్వారా వెలిగండ్ల ప్రాంతీయ అభివృద్ధికి బాటలు వేయగలమని ఆయన అన్నారు గతంలో జగనన్న ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలందరికీ చేసిన మంచి పనులను ఈ సందర్భంగా ఆయన వివరించారు. తాను జడ్పీటీసీగా గెలిస్తే జిల్లా పరిషత్ నుండి అధిక మొత్తంలో నిధులు రప్పించి, వెలిగండ్ల మండల రూపురేఖలు మారుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీలు సైకం వెంకటేశ్వర్లు, పాపబత్తిని నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెన్న తిరుపతిరెడ్డిలతో పాటు నాయకులు నల్లపోతుల చెన్నకృష్ణయ్య, ఓసూరి ముసలయ్య, కటికల అశోక్, గోన యేసయ్య, తగరం పెద్దయ్య, మాజీ సర్పంచ్ బర్నయ్య, లాభాను, అంతోను, జాన్సన్, చాగలమర్రి యోహాను, కందుల ఇర్మియా తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వృద్ధ మహిళకు,స్వచ్ఛంద సేవ సంస్థ ఆర్థిక చేయూత



స్వర్ణసాగరం వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని వెలసియున్న శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు సంస్థ వ్యవస్థాపకులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి,హైమావతమ్మ దంపతుల ఆర్థిక సౌజన్యంతో గుంటూరు జిల్లాకు చెందిన,ఇద్దరు వృద్ధులు అనారోగ్య బారినపడిన పద్మావతి,విజయ రామాచార్యులు,శశిరేఖ లకు 70 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని సంస్థ ప్రతినిధి దీవి అనంతాచార్యులు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా అనంతాచార్యులు మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి దాతల దాతృత్వంతో తమకు చేతనైన సహకారాన్ని అందిస్తున్నామని మునుముందు దాతల సహకారంతో మరెన్నో కార్యక్రమాలు చేయడానికి సంసిద్ధంగా ఉన్నామని దాతలకు ధన్యవాదములు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మరియమాత జపమాల ప్రార్థనలు

ఆర్సిఎం చర్చిలో ఘనంగా ముగిసిన అక్టోబర్ మాస వేడుకలు.. పురవీధుల్లో మరియమాత ఊరేగింపు

స్వర్ణసాగరం డోర్నకల్ అక్టోబర్ 31

భక్తి పారవశ్యం.. ప్రార్థనల సందడి.. మరియమాత నామస్మరణతో డోర్నకల్ పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.శనివారం స్థానిక ఆర్సిఎం చర్చిలో అక్టోబర్ మాసం ముగింపు సందర్భంగా మరియమాత జపమాల ప్రార్థనలు, ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అక్టోబర్ మాసం పొడవునా క్రైస్తవ సోదరీసోదరీమణులు ఇంటింటా జపమాల ప్రార్థనలు చేస్తూ మరియమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాసం చివరి రోజున సంఘ విశ్వాసులంతా ఒక్కటై మరియమాత విగ్రహాన్ని పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రార్థనలు, మరియమాత గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.ఈ సందర్భంగా చర్చి రెవరెండ్ ఫాదర్ జి. నవీన్ కుమార్ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు, ప్రజల సంక్షేమం, శాంతి సౌభాగ్యాల కోసం అక్టోబర్ మాసమంతా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. మరియమాత ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.భక్తిప్రపత్తులతో నిర్వహించిన ఈ ముగింపు వేడుకల్లో చర్చి పెద్దలు జయరాజు, జీవరత్నం, బుచ్చిబాబు, మైఖేల్ హృదయ రాజ్, రవి, క్రైస్తవ సోదరీమణులు, క్రైస్తవ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్.వి. గ్రూప్ విద్యాసంస్థల్లో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



కోవూరు, స్వర్ణ సాగరం, అక్టోబర్ 31:

ఎస్.వి. గ్రూప్ విద్యాసంస్థల ఆవరణలో శనివారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ , ఎన్సిసి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్.వి. గ్రూప్ చైర్మన్ డాక్టర్ బి. గుణశేఖర్ మాట్లాడుతూ, దేశ ఐక్యత కోసం అహరహం శ్రమించిన మహనీయుల జీవిత విశేషాలను, సేవలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పిలుపునిచ్చారు. సమైక్య భారత నిర్మాణంలో పటేల్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస కుమార్ పేర్కొన్నారు.యువతలో జాతీయ సమైక్యత, దేశభక్తి మరియు సోదరభావాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. జయలక్ష్మి తెలపగా, ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో జాతీయ బాధ్యతను పెంపొందిస్తాయని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. రవికుమార్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో 'జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ' చేయించారు. అనంతరం కళాశాల ప్రాంగణం నుండి నార్త్ రాజుపాలెం వరకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లతో కలిసి భారీ ఐక్యతా పాదయాత్ర (రన్ ఫర్ యూనిటీ) నిర్వహించారు.ఈ వేడుకల్లో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి లత, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.ం

కొడవలూరులో వైసీపీకి ఊహించని షాక్.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న కొడవలూరు మండల కీలక నాయకులు ..



కోవూరు, స్వర్ణ సాగరం, అక్టోబర్ 31:

కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు మండలంలో ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కొడవలూరు మండల వైసీపీ కన్వీనర్ చిమట శేషగిరి, స్టేట్ పబ్లిసిటీ వింగ్ సెక్రటరీ కొట్టే మల్లికార్జునరావు, దామేగుంట పార్టీ అధ్యక్షుడు కొట్టే మురళితో పాటు పలు అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు వైసీపీకి రాజీనామా చేసి శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైకాపా నుంచి వచ్చిన నాయకులు కూటమి శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల భారీ మెజార్టీ విజయమే లక్ష్యంగా శ్రమించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తున్న తమ నాయకత్వంపై నమ్మకంతోనే టీడీపీలో చేరామని, స్థానికంగా పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తామని నూతనంగా చేరిన నాయకులు స్పష్టం చేశారు.

ప్రలోభాలకు భయపడొద్దు నేను అండగా ఉంటా

- నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

స్థానిక సంస్థ ఎన్నికల్లో దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోం

దౌర్జన్యాలకు దిగితే వెనకడిగేసేది లేదంటూ హైర్



స్వర్ణసాగరం వాకాడు

ప్రజాస్వామ్యంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాల పై కక్షపూరిత చర్యలు చేపట్టడం మంచి పద్ధతి కాదని వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలుగుదేశం నాయకులపై మండిపడ్డారు. వాకాడులోని తన నివాసంలో స్థానిక విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వాకాడు మండలంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో దమనకాండకు తెర లేపిన తెలుగుదేశం పార్టీకి తొందరల్లోనే బుద్ధి చెప్పే సమయం వస్తుందని దాన్ని మీరు గ్రహించాలని ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి నీచ సంస్కృతికి తెర లేపారని ప్రజల్లో ఆదరణ లేక అక్రమ కేసులు బనాయించడం రాజ్యాంగ విరుద్ధమని ఎన్ని అడ్డంకులు సృష్టించిన వైసీపీ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉంటే ఏ ఒక్క మంత్రి పదవి గాని ఉండదని అధికారులే పూర్తి బాధ్యత వహిస్తారని అని అలాంటి అధికారులె అధికార పార్టీ బెదిరింపులకు లొంగి పనిచేయడం చట్ట విరుద్ధమని అలా పనిచేస్తే 2029 తర్వాత మా ప్రభుత్వం వస్తుందని అది గుర్తుపెట్టుకుని పనిచేయాలని హెచ్చరించారు.ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా మీ ఓటు హక్కును వినియోగించుకొని ఈ అరాచక పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏనుగు సుధాకర్ నాయుడు, మాజీ జెడ్పిటిసి తర్వాత రామకృష్ణ, దువ్వూరు భాస్కర్ రెడ్డి, దువ్వూరు మధు రెడ్డి, పెళ్లూరు కోటేశ్వర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, బుధనం వెంకటరత్నం, కిరణ్ రెడ్డి, పెంచల్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి,వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 10/31/2026 10:16 PM Page 4

ఎర్రజెండాను గెలిపించండి



స్వర్ణసాగరం ఏర్పేడు :-

ప్రజా గొంతుకగా నిలబడి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ఎర్రజెండాను గెలిపించాలని సీపీఎం పార్టీ నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పాత వీరాపురం ఎంపీటీసీ అభ్యర్థి చల్లా సరళకు మద్దతుగా సీపీఎం నాయకులు శనివారం పాత వీరాపురం, ఎస్టీ కాలనీ, ఇసుక తాగేలి, బీసీ కాలనీల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ.. చల్లా సరళను గెలిపిస్తే గ్రామంలోని తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రహదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. అలాగే ఇంటి స్థలాలు, మరుగుదొడ్ల సమస్యల పరిష్కారానికి పోరాడతారని పేర్కొన్నారు. పాత వీరాపురం ఎస్టీ కాలనీలో పశువుల కొట్టంగా మారిన అంగన్‌వాడీ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం గళమెత్తుతూ, వారి హక్కుల కోసం పోరాడే సీపీఎం అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని పుల్లయ్య అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే ఎర్రజెండాకు ఓటు వేసి, ప్రజా పోరాటానికి అండగా నిలవాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఎం నాయకులు రంగయ్య, కరీముల్లా, వెంకటేశ్వరరావు, రాంబాబు, నాగరాజు, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

కుప్పస్వామి మొదలియార్ మృతికి ఎమ్మెల్యే బొజ్జల సంతాపం



స్వర్ణసాగరం ఏర్పేడు :-

మండలంలోని పాపానాయుడుపేటకు చెందిన వంగనూరు కుప్పస్వామి మొదలియార్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆయన నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, స్థానిక ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాటిపర్తిలో వైసీపీ నేతల విస్తృత ప్రచారం,

ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం,



స్వర్ణసాగరం -తొట్టంబేడు,

తొట్టంబేడు మండలంలోని తాటిపర్తి పంచాయతీ పరిధిలో వైసీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆశీస్సులతో ఎంపీటీసీ అభ్యర్థి డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం, జడ్పీటీసీ అభ్యర్థి ఉన్నం వాసుదేవనాయుడు స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు.కల్లిపూడి, తాటిపర్తి, మల్లిగుంట గ్రామాల్లో పర్యటిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని అభ్యర్థులు ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

తొట్టంబేడులో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలు,

నవంబర్ 2న ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవకాశం,



స్వర్ణసాగరం- తొట్టంబేడు,

తొట్టంబేడు మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.జిల్లా కలెక్టర్, తిరుపతి వారి ఆదేశాల మేరకు నవంబర్ 2వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఎన్నికల విధులు కేటాయించబడిన ప్రతి అధికారి, సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి కోరారు.

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల







హనుమంతునిపాడు మండలంవైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి రాయని ధనలక్ష్మి తరపున ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 31

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం వేములపాడు పంచాయతీలో ఆయన పర్యటిస్తూ వైయస్ఆర్ సీపీ మద్దతుదారులైన జడ్పీటీసీ అభ్యర్థి రాయని ధనలక్ష్మి గారికి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని దద్దాల నారాయణ యాదవ్ స్థానిక ప్రజలను అభ్యర్థించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి పాలనను చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.అనంతరం స్థానిక ఎన్నికల ప్రచారంలో ఇంఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో ఈ నియోజకవర్గ ంలో సాగుతున్న కూటమి ప్రభుత్వ అరాచకాలకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి కూటమి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ ఎన్నికల్లో పోలీసులను గుప్పెట్లో పెట్టుకుని గెలవాలన్న ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కూటమి నేతలకు ఓటమి భయం పట్టుకుందని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో తాము ఇంటింటికీ వెళ్తుంటే వైయస్ జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను ప్రజలే బేరీజు వేస్తున్నారని తెలిపారు. రెండున్నరేళ్లలో ఈ కూటమి ప్రభుత్వం ఎలా దోపిడీ చేశారో ప్రజలే చర్చించుకుంటున్నారని చెప్పారు. కూటమి వచ్చాక రెండున్నరేళ్లలో భూకబ్జాలు, దందాలు, అరాచకాలు, పెరిగిపోయాయని తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే తామంతా ప్రజలకు, ప్రతి గడపకు కాపలాదారులుగా ఉంటామని,కూటమి నేతల దౌర్జన్యాలను అడుగడుగునా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. మీ ఓటు ద్వారా బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలకు బుద్ధి చెప్పాలని దద్దాల నారాయణ యాదవ్ కోరారువైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం మండలం మరియు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విస్తృత ప్రచారం

గ్రామాల అభివృద్ధి కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి -- ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గొల్లపల్లి, కొమ్మనేటూరు,కందలి, చెమిర్ధి, సెగ్మెంట్లలో ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం







గూడూరు: (స్వర్ణ సాగరం)అక్టోబర్. 31

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తించాలని, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారాలను నమ్మకుండా వాస్తవాలను పరిశీలించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు .గూడూరు మండలంలోని గొల్లపల్లి, కొమ్మనేటూరు, కందలి, సెగ్మెంట్లలో ఎంపీటీసీ అభ్యర్థులు, జడ్పీటీసీ అభ్యర్థితో కలిసి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు స్థానిక తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అభ్యర్థులతో కలిసి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను తాము మర్చిపోలేమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. రహదారులు, తాగునీరు, మౌలిక సదుపాయాలు, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలకు అప్పటి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అయితే గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని విమర్శించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు .ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు.గ్రామాల అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, స్థానిక సంస్థల్లో ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు కూడా బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తే గ్రామాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు మరింత అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, గ్రామాల ప్రాధాన్యతలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కూటమి నాయకులు కృషి చేస్తారని హామీ ఇచ్చాప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చేస్తున్న ప్రచారాలను విశ్వసించవద్దని, గత పాలనకు ప్రస్తుత పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే కోరారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు తమ విలువైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే పర్యటనతో ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ అభ్యర్థులు, జడ్పీటీసీ అభ్యర్థి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దివస్ వేడుకలు

సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

కౌన్సిలర్ యల్లావుల సువర్ణ హరికృష్ణ



స్వర్ణసాగరం డోర్నకల్ అక్టోబర్ 31

భారతదేశ ఉక్కు మనిషి, దేశ ఐక్యతకు పునాది వేసిన మహానేత సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని డోర్నకల్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ ఐక్యతా దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ యల్లావుల సువర్ణ హరికృష్ణ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దివస్‌గా జరుపుకుంటున్నామని తెలిపారు.1875లో జన్మించిన పటేల్ దేశంలోని 565 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, అఖండ భారత నిర్మాణానికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన దూరదృష్టి, ధైర్యసాహసాలు, నిజాయితీ, దేశభక్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆ మహనీయుడికి అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పట్టణ కాంగ్రెస్ నాయకులు దాసరి నాని యాదవ్, వడ్లమూడి రాము, జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం,

దేశ సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చిరస్మరణీయం,



స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,

స్వతంత్ర భారతదేశంలోని 500కు పైగా సంస్థానాలను దేశంలో విలీనం చేసి జాతీయ సమగ్రతకు బాటలు వేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు దక్కుతుందని ఎస్‌వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ పేర్కొన్నారు.శనివారం శ్రీకాళహస్తిలోని ఎస్‌వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. దేశ తొలి ఉప ప్రధానిగా, హోంమంత్రిగా పటేల్ అందించిన సేవలను కొనియాడారు.భిన్న భాషలు, కులాలు, మతాలు, ప్రాంతాలతో కూడిన భారతదేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని వక్తలు పేర్కొన్నారు. విద్యార్థులు సర్దార్ పటేల్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులతో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగారాం, డాక్టర్ సునీత, డాక్టర్ సుధీర్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ మన్యం నరసింహులు, డాక్టర్ సతీష్, డాక్టర్ సుబ్బారావు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 10/31/2026 10:16 PM Page 5

వాకాడు హరిజనవాడలో వైసీపీ పార్టీ ఎన్నికల ప్రచారం

ఎంపిటిసి అభ్యర్థులను గెలిపించాలంటూ ఇంటింటికి కరపత్రం పంపిణీ

అభ్యర్థులకు మంగళ హారతులతో స్వాగతం పలికిన గ్రామస్తులు

స్వర్ణసాగరం వాకాడు

మండల కేంద్రంలోని వాకాడు సెగ్మెంట్ పరిధిలోని హరిజనవాడలో వైసీపీ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గూడూరు సుధాకర్ రెడ్డి,పెంచల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచారంలో గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది అభ్యర్థులకు గ్రామస్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎంపిటిసి అభ్యర్థులు గూడూరు సుధా, సంగీతం మానస లు కరపత్రం పంచి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సంగీతం భాస్కర్,భాగ్యరాజ్,ఉదయ్ కుమార్,బాబు, మనోహర్, వైసిపి నాయకులు కార్యకర్తలు





మహిళలు పాల్గొన్నారు.

తగ్గువారిపల్లి వైఎస్సార్ పార్టీ ఎంపీటీసీ 2 ను భారీ మెజార్టీతో గెలిపించాల ని ప్రచారం

బంగారుపాలెం,స్వర్ణ సాగరం,అక్టోబర్ 31

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల కేంద్రంలోని తగ్గువారిపల్లి 2 వైఎస్ఆర్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి కిరణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని శనివారం ఆర్ఆర్ నగర్ ఇందిరమ్మ కాలనీ, అండారెడ్డిపల్లె లలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి,ఎంబి కుమార్ రాజా,మాజీ మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి,మైనార్టీ నాయకులు ఎస్కే షాకీర్,బీసీ నాయకులు సురేంద్రబాబుల ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ పాంపిలేట్లు పంచుతూ ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి వైయస్సార్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి కిరణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 50 సంవత్సరాలు నిండిన బీసీలకు పెన్షన్లు ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదని ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని అమలు చేయలేదని కోటమ్మ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలతో అధికారం చేపట్టిందని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ఇందరమ్మ ఇండ్లు, ఆటో డ్రైవర్లకు బిసి కులస్తులకు సంవత్సరానికి ₹10,000 ఆర్థిక సహాయం అందించారని అనేక సంక్షేమ పథకాలు అమలుపరిచారని నేడు చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో నిత్యవసర సరుకులు రెండింతలు పెరగడంతో ప్రజలు కొనలేక తినలేక పోస్తులు ఉన్నారని ప్రతి పేదవాడు సంక్షేమ పథకాలు అందుకోవాలంటే వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థుల ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అఖండ విజయంతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ రెడ్డి,మహేంద్ర,గజేంద్ర,రఘు,ముబారక్, భరత్,వెంకటేష్, బాబు,ఖాదర్ బాష,తగ్గువారిపల్లి, అండారెడ్డిపల్లె, ఇందారమ్మ కాలనీ గ్రామస్తులు మైనారటి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు



హోరు.. జోరు.. జడ్పీటీసీ రాపూరు మహేష్ స్పీడే వేరు

మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రచారంలో దూకుడు..

విద్యావంతుడు ప్రజా సేవకుడు న్యాయవాదిగా ఆదరణ పొందుతున్న అభ్యర్థి

స్వర్ణ సాగరం డక్కిలి (31/10/26)

ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ అభ్యర్థి రాపూరు మహేష్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా గ్రామగ్రామాన పర్యటిస్తూ ఓటర్లను కలుస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ప్రత్యర్థులకు దీటుగా ప్రచారంలో వేగం పెంచుతూ ప్రజల మద్దతు కూడగట్టే దిశగా అడుగులు వేస్తున్నారు.డక్కిలి మండలంలోని నాలుగు సెగ్మెంట్ పరిధిలో,తీర్థం పాడు దేవుడు వెల్లంపల్లి నాయుడుపాలెం దగవోలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. విద్యావంతుడు, ప్రముఖ న్యాయవాది ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం కలిగిన అభ్యర్థిగా రాపూరు మాకేష్ పరిచయం చేస్తూ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తనకు అవకాశం కల్పించాలని ప్రజలను కోరుతున్నారు ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు మోస్ట్ సీనియర్ నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ప్రచారం ఉత్సాహంగా సాగింది.



అక్రమ కేసులతో అన్యాయంగా జైల్లో పెట్టిన మీ"పెద్దాయన"ను మనసారా దీవించండి....







పెళ్లకూరు స్వర్ణసాగరం అక్టోబర్ 31.

కూటమి ప్రభుత్వంలో అమలు చేస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగంతో సత్యనారాయణ రెడ్డి పై అనేక అక్రమ కేసులు పెట్టి కేంద్ర కారాగారంలో బంధించినప్పటికీ ప్రజల కోసమే జైలులో నుండే జెడ్పిటిసి అభ్యర్థిగా బరిలో నిలిచిన మీ పెద్దాయనను మనస్ఫూర్తిగా దీవించి అఖండ మెజారిటీతో గెలిపించాలని కామిరెడ్డి రజిని ఓటర్లను అభ్యర్థించారు. శనివారం తాళ్వాయిపాడు, పెన్నేపల్లి, కానూరు, శిరసనం బేడు, రాజుపాలెం, దిగువ చావలి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సత్యనారాయణ రెడ్డి ని దీవించండి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి అంటూ గడపగడపకు వెళ్లి కరపత్రాలు అందించి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతోకాలంగా రాజకీయంలో ఉంటూ ప్రజల కోసమే అనేక పోరాటాలు చేస్తూ అక్రమ కేసులకు భయపడకుండా జైలులో ఉన్న తమ తండ్రి సత్యనారాయణ రెడ్డి ప్రజల కోసమే అక్కడినుండి నామినేషన్ వేసినట్లు గుర్తు చేశారు. భయం అన్నది ఎరుగని మీ పెద్దాయన ప్రజల కోసమే రాజకీయాల్లో ఉంటూ ఎన్నో కష్టాలు నష్టాలను చవి చూసి వెనకడుగు వేయకుండా కూటమి కుట్ర రాజకీయాలకు ఎదురు నిలబడి పోరాడుతున్నట్లు వివరించారు. నెల్లూరు జైలులో నుండే రాజకీయ పోరాటం చేస్తున్న సత్యనారాయణరెడ్డిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

మీ పెద్దాయన పరువు మీ అందరి చేతుల్లోనే: ప్రభావతమ్మ.....

రాజకీయమే ఊపిరిగా..మండల ప్రజలే ప్రాణంగా భావించే మీ పెద్దాయన కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పరువు ప్రతిష్ట మీ అందరి చేతుల్లోనే ఉందని ఆయన సతీమణి కామిరెడ్డి ప్రభావతమ్మ వెల్లడించారు. కూటమి నాయకులంతా ఏకమై అనేక అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైలులో పెట్టిన ఏమాత్రం భయ పడకుండా పెళ్లకూరు జెడ్పిటిసి బరిలో పోటీకి దిగిన ఏకైక మొనగాడు మీ పెద్దాయన అని ఆమె గుర్తు చేశారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకుని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు.

సత్తా చాటుదాం:ఎల్లు మోహన్.....

పెళ్లకూరు జడ్పిటిసి ఎన్నికల్లో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లా కేంద్ర కారాగారంలో నుండే జడ్పిటిసి కి నామినేషన్ దాఖలు చేసి ఎన్నికల బరిలో నిలిచిన మన పెద్దాయన కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి సైనికులుగా ప్రతి ఒక్కరూ సత్తా చాటుదామని యువనేత ఎల్లు మోహన్ పిలుపునిచ్చారు. 40 ఏళ్ళు రాజకీయ ప్రస్థానంలో పలు పెరగని పోరాటం చేస్తున్న సత్యనారాయణరెడ్డిని మనస్ఫూర్తిగా దీవించాలని ఓటర్లను కోరారు. గడిచిన మూడేళ్ల కూటమి పాలనలో టిడిపి అక్రమార్కులకు కంటిమీద కునుకు లేకుండా అవినీతి అక్రమాలకు ఎదురొడ్డి నిలబడిన కామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దాలి సోమశేఖర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలూరు దశరథ రామిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఒబ్బు వెంకటరత్నం, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు నంన్నం ప్రిస్కిల్లా, మాజీ వైస్ ఎంపీపీ ఇలకా సుధారాణి, కట్ట బాలసుబ్రమణ్యం, వీర కుమార్, మనీ, హేమంత్ కుమార్, మాజీ సర్పంచ్ మురళి, హరిబాబు రెడ్డి, ఆనంద్, అశోక్, వెంకమ్మ రాజు, మోహన్ రాజు, చంద్రయ్య, చంద్రబాబు యాదవ్, శ్రీనివాసులు, వెంకట కృష్ణారెడ్డి, మధుసూదన్ నాయుడు, తిరుపతయ్య, ప్రకాష్, సుధాకర్ రెడ్డి, మురళి, ప్రసాద్, గురవయ్య, దయాకర్ రెడ్డి, గిరి రెడ్డి, విజయమ్మ, దేవసేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

మేకల శ్రీలత విజయానికి టీడీఎ ీ --జనసేన విస్తృత ప్రచారం

గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి..

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పల్లెల అభివృద్ధికి

ప్రాధాన్యత: కూటమి నాయకులు



గూడూరు (స్వర్ణ సాగరం) అక్టోబర్31

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా చిల్లకూరు మండలం బుదనం పంచాయతీ పరిధిలో టీడీపీ--జనసేన నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. నెలబల్లి రెట్టపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న మేకల శ్రీలత విజయాన్ని కాంక్షిస్తూ శనివారం ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి మద్దతు కోరారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మైలం శ్రీనివాసులురెడ్డి, అంకయ్య, చెంచు కృష్ణయ్య, శ్రీనివాసరెడ్డి, రమేష్ రెడ్డి, సూర్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక సంస్థల ఎన్నికల నియోజకవర్గ సమన్వయకర్త తీగల చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ చొరవ తో పల్లెపండుగ వంటి కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మేకల శ్రీలతను గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.అనంతరం అభ్యర్థి మేకల శ్రీలత మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నెలబల్లి రెట్టపల్లి ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. తనను గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధిలో ఈ ప్రాంతాన్ని మండలంలోనే ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కే. మోహన్, ఉప్పు సాయికిరణ్, నవీన్ రాజు, సాయి కృష్ణతో పాటు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ పరీక్షల విజేతలకు బహుమతుల ప్రదానం

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం అభినందనీయం: నందిమండలం బాలకృష్ణంరాజు



గూడూరు (స్వర్ణ సాగరం) అక్టోబర్ 31

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ మండల స్థాయి పరీక్షల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డాక్టర్ కుడుముల వెంకటనారాయణ దాతృత్వంతో ఏర్పాటు చేసిన బహుమతులను కార్యక్రమ ముఖ్య అతిథి నందిమండలం బాలకృష్ణంరాజు చేతుల మీదుగా ప్రదానం చేశారు.ఈ సందర్భంగా బాలకృష్ణంరాజు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులకు విజ్ఞానశాస్త్రంపై అవగాహన కల్పించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని రంగాల అభివృద్ధికి జనవిజ్ఞాన వేదిక సభ్యులు చేస్తున్న కృషిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, రోటరీ అధ్యక్షుడు సురేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు భారతి, మాధవి, దయాకర్, నాగరాజు, పురుషోత్తమరావు, రామమోహన్, సుబ్బారావు, డిప్యూటీ తహసీల్దార్ దాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న రాగిమానుపెంట ఎంపిటిసి అభ్యర్థిని షకీలా గజేంద్ర



బంగారుపాలెం,స్వర్ణ సాగరం,అక్టోబర్ 31

బంగారుపాలెం మండల పరిధిలోని రాగిమానుపెంట తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిని షకీలా గజేంద్ర లు రాగిమానుపెంట క్లస్టర్ ఇంచార్జి బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో ప్రచారంలో దూసుకుపోతున్నారు శనివారం వెలుతురుచేను,రాగిమా నుపెంట,మొగిలీశ్వర్ పాలెం,రాళ్లవంక గ్రామాల్లో వీరికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు ఈ సందర్భంగా బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షకీలా గజేంద్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కూటమి ప్రభుత్వ అధికారంలో రాగిమానుపెంట సెగ్మెంట్లో అన్ని గ్రామాల్లో ఏ లోటు లేకుండా సమక్షేమ పథకాలు గ్రామాలు అభివృద్ధి చేస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

గ్రామాల్లో మల్లెల గోమ్స్ ప్రచార హోరు.. విజయమే లక్ష్యంగా కూటమి నేతల అడుగులు.

కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 31



కనిగిరి మండలంలోని ఎరువారిపల్లి, నందనమారెళ్ల, వంగపాడు గ్రామాల్లో బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థి మల్లెల గోమ్స్ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ, కూటమి అభ్యర్థులకు మద్దతుగా కమలం గుర్తు కి ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా మల్లెల గోమ్స్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఎన్నికల బరిలో ముందుకు సాగుతున్నామని తెలిపారు. కూటమి నాయకులు, బాలు ఓబులరెడ్డి, నాగిరెడ్డి, నంబూల వెంకటేశ్వర్లు, ముచ్చుమూరి చెంచురెడ్డి కార్యకర్తలు సమష్టిగా పనిచేసి విజయమే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారని పేర్కొన్నారు.




పా. రంజిత్ ‘వేట్టువం’ రిలీజ్ డేట్ ఫిక్స్.. సంక్రాంతి 2027 బరిలో భారీ యాక్షన్ ఎపిక్!

సరికొత్త కథాంశాలతో సినిమాలను తెరకెక్కిస్తూ టాలీవుడ్, కోలీవుడ్‌లలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ తెరకెక్కిస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ ప్రాజెక్ట్ ‘వేట్టువం’ విడుదలకు సంబంధించిన అఫిషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు మేకర్స్ ముహూర్తం ఫిక్స్ చేశారు. ప్రతిష్టాత్మకమైన సంక్రాంతి 2027 కానుకగా వచ్చే ఏడాది జనవరిలో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ అండ్ టీజర్ ఇప్పటికే సోషల్ మీడియాలో భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇది ఒక ఇంటెన్స్ పోస్ట్-అపొకలిప్టిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కుతోంది. హాలీవుడ్ కల్ట్ క్లాసిక్ మూవీ ‘మ్యాడ్ మాక్స్: ఫ్యూరీ రోడ్’ తరహా వైబ్స్ మరియు ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉండబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. భూమి విధ్వంసం, కార్పొరేట్ సిండికేట్లు మరియు ప్రాచీన సంస్కృతికి మధ్య జరిగే పోరాట నేపథ్యంలో ఈ కథ సాగనుంది. ఈ చిత్రంలో టాలెంటెడ్ హీరో ఆర్య హీరోగా నటిస్తుండగా, శోభిత ధూళిపాళ వి.ఆర్. దినేష్ రవి కీలక పాత్రలు పోషిస్తున్నారు. వీరితో పాటు కలైయరసన్, గురు సోమసుందరం, జాన్ విజయ్, షాబీర్ తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. నీలం ప్రొడక్షన్స్ మరియు లెర్న్ అండ్ టీచ్ ప్రొడక్షన్ సంస్థలు సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అదిరిపోయే మ్యూజిక్ అందిస్తున్నారు.

రామ్ చరణ్ - సుకుమార్ సినిమా ప్రారంభోత్సవానికి వేళాయె.. ఆసక్తికర పోస్ట్ పెట్టిన దర్శకుడి భార్య!



మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో తెరకెక్కనున్న భారీ చిత్రం కోసం మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ‘రంగస్థలం’ వంటి సంచలన విజయం తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం బయటకు వచ్చింది. రేపు ఈ చిత్రం ఘనంగా ప్రారంభం కానుండగా, అంతకంటే ముందే సుకుమార్ భార్య తబితా సుకుమార్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచింది.తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తబితా సుకుమార్ ఈ సినిమా గురించి భావోద్వేగపూరితంగా స్పందించారు. సుకుమార్ భార్యగా ఈ ప్రాజెక్ట్ తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సినిమా రచన కోసం సుకుమార్ ఎంత కష్టపడ్డారో, ఎన్ని గంటలు శ్రమించారో తనకు తెలుసని తెలిపారు. ఆయన పెట్టిన కష్టం, అభిరుచి, అంకితభావం ఇప్పుడు తెరపైకి రాబోతుండటం ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోందని ఆమె వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుకుమార్ ఎంతో సమయం కేటాయించి కథపై పనిచేశారని తబితా తన పోస్ట్‌లో వివరించారు. ఆయన రచనలో చూపించిన శ్రమ, పట్టుదల తనకు తెలుసని చెబుతూ.. ఆ కష్టం ఒక రూపం దాల్చడం చూడటం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంతేకాదు, ఎంతో అభిమానాన్ని సంపాదించుకున్న రామ్ చరణ్ -- సుకుమార్ కలయిక రెండోసారి ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయని తెలిపారు. తబితా పెట్టిన ఈ పోస్ట్ మెగా అభిమానులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా సుకుమార్ కథ కోసం ఇంతగా కష్టపడ్డారనే విషయం అభిమానుల్లో సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి రకరకాల వార్తలు ప్రచారంలో ఉండగా, తాజాగా దర్శకుడి భార్య చేసిన వ్యాఖ్యలు కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. ఈ సినిమా ప్రారంభోత్సవం రేపు ఘనంగా జరగనుంది. ఈ వేడుకతో ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా సినిమా ఏ తరహా కథతో తెరకెక్కనుంది? ఇందులో రామ్ చరణ్ పాత్ర ఎలా ఉండబోతోంది? అనే ప్రశ్నలకు కొంత స్పష్టత రావచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. ‘రంగస్థలం’లో రామ్ చరణ్‌ను పూర్తిగా భిన్నమైన పాత్రలో చూపించి సుకుమార్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ జతకట్టడంతో ఈసారి ఎలాంటి కథను ఎంచుకున్నారనే ఆసక్తి నెలకొంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు రేపటి వేడుకలో వెల్లడయ్యే అవకాశముంది.



‘ఈ నగరానికి ఏమైంది’ సీక్వెల్ ట్రైలర్ అప్‌డేట్.. వచ్చేస్తోన్న మ్యాడ్ గ్యాంగ్!

టాలీవుడ్ యువతను ఊపేసిన కల్ట్ హిట్ సినిమా ఈ నగరానికి ఏమైందికి సీక్వెల్‌గా వస్తున్న చిత్రం ‘ఈఎన్ఈ రీపీట్’ టాలెంట్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5:00 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రంలో విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, శ్రీకాంత్ మగంటి, వెంకటేష్ కాకుమాను తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. కాగా, ఈ పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్ సినిమా నవంబర్ 19, 2026 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ట్రైలర్‌తో సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

మ్యూజిక్ డైరెక్టర్‌పై క్లారిటీ.. అనిరుధ్, జీవీ ప్రకాష్‌లకు నో ఛాన్స్, బాలయ్య సినిమా అప్‌డేట్ ఇదే!



నందమూరి నటసింహం బాలకృష్ణ, దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రం చీదీఖ 112పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలయ్య మాస్ ఇమేజ్‌కు కొరటాల శివ మార్క్ కథనం తోడైతే థియేటర్లలో అభిమానులకు పండగే అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పూజా కార్యక్రమాలతో ఈ సినిమాను ఘనంగా ప్రారంభించారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన సంగీత దర్శకుడి ఎంపికపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. చీదీఖ 112కు సంగీతం అందించబోయే దర్శకుడు ఎవరనే విషయంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తొలుత తమిళ స్టార్ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఈ ప్రాజెక్ట్‌కు పనిచేయబోతున్నారని ప్రచారం జరిగింది. అయితే ఆయన వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆ తర్వాత అనిరుధ్ స్థానంలో మరో ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్‌ను తీసుకున్నారంటూ వార్తలు వచ్చాయి. దీంతో బాలయ్య సినిమాకు జీవీ ప్రకాష్ సంగీతం అందించబోతున్నారని అభిమానులు భావించారు. ఈ వార్తలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో మ్యూజిక్ డైరెక్టర్ ఎంపికపై ఆసక్తి మరింత పెరిగింది. సంగీత దర్శకుడి ఎంపికపై వస్తున్న వరుస ప్రచారాలకు చిత్ర బృందం తాజాగా స్పందించింది. అనిరుధ్ రవిచందర్, జీవీ ప్రకాష్ కుమార్‌లలో ఎవరినీ ఇప్పటివరకు అధికారికంగా ఖరారు చేయలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం పలువురు సంగీత దర్శకులతో చర్చలు జరుగుతున్నప్పటికీ తుది నిర్ణయం తీసుకోలేదని అంటున్నారు.

Edited Printed Published & Owned by Embeti Kameswari. And Printed at VSR Publishers and Printers, #1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh.
Published at VSR Publications, 1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR Embeti Kameswari, PRGI. NO. APTEL/26/A2367